జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 19 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 254 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ ఋతువు , సూర్యోదయం : 06:17 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పేరుమార్చి బనకచర్ల నిర్మాణం

**ఎపి తీరుపై పాటిల్ మందు అభ్యంతరం**
**ఢిల్లీలో తెలంగాణ మంత్రి ఉత్తమ్ వెల్లడి**

న్యూఢిల్లీ,నవంబర్18(ప్రజాజ్యోతి): పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం

మిగతా1 2లో..

## టి సాట్ ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన కంటెంట్

**టి-సాట్ నెట్వర్క్ కంటెంట్ అన్ని స్థాయిల్లో ఉపయోగం**
**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్,నవంబర్18(ప్రజాజ్యోతి): పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు నాణ్యమైన కంటెంట్ అందిస్తున్న టి- సాట్ ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మిగతా 2లో..



## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

### అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం

కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన

న్యూఢిల్లీ,నవంబర్18(ప్రజాజ్యోతి): జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు- 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు

మిగతా 12లో..

## కొత్త నగరాన్ని నిర్మిస్తాం

**కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం**

- 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో 10శాతం ఉంటాం
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు
- వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం
- పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్18 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్దం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా

మిగతా 12లో..

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం
- ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం



మారేడుమిల్లి,నవంబర్18(ప్రజాజ్యోతి): మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకుఅనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా

మిగతా 12లో..

## రైతులు ఇబ్బందులు పడుతున్నారు

- పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి
- ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి
- లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
- ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు
- నేరడిగొండలో కొనుగోలు కేంద్రాల పరిశీలన
- అధైర్యపడకండి.. అన్నదాతలకు అండగా ఉంటాం
- మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్న కేటీఆర్

వరంగల్,నవంబరు18(ప్రజాజ్యోతి): పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు

మిగతా 2లో..



## 21న జాతీయ రహదారుల దిగ్బంధం

- పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి
- పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి
- ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కేటీఆర్

ఆదిలాబాద్,నవంబరు18(ప్రజాజ్యోతి): అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో

మిగతా 2లో..

## సర్, ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

- ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో డిసెబర్‌లో ర్యాలీ
- ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ భేటీలో నిర్ణయం

న్యూఢిల్లీ,నవంబర్18(ప్రజాజ్యోతి): ఎస్ఐఆర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ ప్రథమార్థంలో ర్యాలీ నిర్వహించాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియ ప్రస్తుతం

మిగతా 12లో..





# సంపాదకీయం

## భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

ఏదేశాన్నైనా తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలను విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఏ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధనలు పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉ ందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్డ్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉ ండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవిచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ధయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించారంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటి ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు.

పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.



# రైతులు ఇబ్బందులు పడుతున్నారు

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉ న్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. క్వింటాల్ మీద రూ.2000ల చొప్పున పత్తి రైతులు నష్టపోతున్నారు. మాటల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి, చేతల్లో నరకం చూపిస్తున్నాయని అన్నారు. వరదలు, తుఫాన్‌ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే తుగ్లక్ నిర్ణయాలతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదు. ఒకవైపు అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయింది. పంట చేనులన్నీ దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 8 నుంచి 12 శాతం తేమ విధానాన్ని సవరించి, కపాస్ యాప్ ని రద్దు చేయండి. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వల్ల కపాస్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు కష్టమైన పని. గత సంవత్సరం లాగానే 12 క్వింటాల పత్తి కొనాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కసారి కూడా నోరు విప్పరు. రైతుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు. కేసీఆర్‌ని, బీఆర్ఎస్‌ని తిట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు మరో పని చాతకాదు. కాంగ్రెస్ ప్రశ్నించదు. బీజేపీ అడగదు అంటూ మండిపడ్డారు. రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా?. యూరియా బస్తాల కోసం రైతులను లైన్‌లో నిల్చోపెట్టినందుకు విజయోత్సవాలా?. ములుగు నియోజకవర్గంలో చింతకుంట, మంగపేట మండలాల నుంచి వచ్చిన రైతు వెంకటేశ్వర్లు, రైతు లక్ష్మయ్య మక్కలు అమ్మడానికి ఎనుమాముల మార్కెట్‌కి వచ్చారు. క్వింటల్ మక్కలు రూ.1800 కు రైతులు అమ్ముతున్నారు, రూ.2400 మక్కకు మద్దతు ధర. మక్క రైతులు ఒక క్వింటాలకు రూ.570 నష్టపోతున్నారు. ఎవరికైనా మక్క రైతులకు పైసలు విడుదల చేశారా అని మార్క్ ఫెడ్ అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని సమాధానం ఇచ్చారు. పోయిన యాసంగిలో రైతులకు రావలసిన రూ.1,100 కోట్ల బోనస్‌ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్న రైతులకు కూడా రూ.1,400 కోట్ల బకాయిలు పడ్డాయి. పంటల భీమా తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అయినా పంటల బీమాను రైతులకు అందించడంలో విఫలమైంది. పంటల బీమా ఉ ండి ఉంటే నష్టపోయిన పంటకు రైతులకు నష్టపరిహారాలు అందేది కదా. బోనస్ ఎగ్గొడివితి. రైతుబంధు రెండు పంటలకు ఎగబెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కరెంటు నుండి కాంట దాకా అన్నీ సమస్యలే. కరెంటు లోవోల్టేజ్ వల్ల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతుబంధు రాదు. రుణమాఫీ జరగదు. బోనస్ ఎగ బెడతావు. పంటల బీమా లేదు. ఇంతే కదా రేవంత్ రెడ్డి. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిని కలిసి నిబంధనలు ఎత్తివేసి పత్తికొనే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వరంగల్ వరదల్లో 20 వేల ఇండ్లు మునిగిపోయాయి. సకాలంలో గేట్లు ఎత్తి ఉంటే వరంగల్ నగరం మునిగిపోయేది కాదు. మునిగిపోయిన ఇళ్లకు రూ. 15 వేలు ఇస్తామన్నారు. రెండు నెలలు అయింది ఒక రూపాయి ఇవ్వలేదు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడకండి, మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎల్లవేళలా అండగా ఉంటామని రైతులకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. మళ్ళీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుంది.. రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని కేటీఆర్ గుర్తుచేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని కేటీఆర్ అన్నారు. రైతులు అధైర్య పడకూడదని, రైతులకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎల్లావేళలా అండగా ఉ ంటారని అన్నదాతలకు ధైర్యం చెప్పారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు. పండించిన పంట కొనే దిక్కులేక, పట్టించుకొనే నాథుడు లేక సంక్షోభంలో చిక్కుకున్న రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. మద్దతు ధర అందక దగాపడ్డ రైతులకు భరోసా ఇచ్చేందుకు పోరుబాట పట్టేందుకు సన్నద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు పడుతున్న అష్టకష్టాలను ఎలుగెత్తి చాటాలని నిశ్చయించింది. ఇందులో భాగంగా కేటీఆర్ ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించారు. బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బాల్క సుమన్, దివాకర్ రావు, కోనేరు కోనప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేరుమార్చి బనకచర్ల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి పాటిల్‌తో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు భూ సేకరణ కోసం కర్ణాటక జీవో జారీ చేసింది. 519 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు పెంచవద్దని సుప్రీంకోర్టు స్టే ఉంది. స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టింది. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన జీవోను కేంద్రజల్‌శక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలోని పలు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిధులివ్వాలని కోరామని అన్నారు. మా ప్రభుత్వంలో కేఆర్ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనుల్లో పురోగతి వచ్చింది. కేఆర్ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాని అడిగాం.. మరో 20 టెలిమెట్రీ స్టేషన్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఫేజ్-2లో 9, ఫేజ్-3లో 11 నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## టి సాట్ ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన కంటెంట్

మొదటిపేజీ తరువాయి..

అభినందించారు. ఉపాధ్యాయ ఉద్యోగ పరీక్ష డీఎస్సీకి టెట్ అర్హత తప్పనిసరి కావడంతో అభ్యర్థులందరూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ ద్వార సంసిద్ధులు కావాలని సూచించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్షలను ప్రతీ ఏటా రెండు సీజన్లలో నిర్వహిస్తుండగా నిత్యం అందుబాటులో ఉండే టి-సాట్ నెట్వర్క్ కంటెంట్ అన్ని స్థాయిల్లో అభ్యర్థులకు ఉపయోగ పడుతుందని మంత్రి గుర్తుచేశారు. టి-సాట్ టీజీ టెట్-2026 డిజిటల్ కోచింగ్ పోస్టర్ ను సచివాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో మూడు టెట్ పరీక్షలు నిర్వహించిన ప్రభుత్వం, 2026 జనవరి నెలలో నిర్వహించే టెట్-2026 పరీక్ష కోసం టి-సాట్ నెట్వర్క్ స్పెషల్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విద్యాశాఖకు మెరుగైన వసతుల్ని కల్పిస్తున్నారని, 11వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు రికార్డు కాలంలో పూర్తి చేసారన్నారు. కేంద్ర గైడ్ లైన్స్ ప్రకారం టెట్ అర్హత ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడికీ తప్పనిసరి అయిన నేపథ్యంలో టెట్ కు హాజరయ్యే అభ్యర్థులతో పాటు ఉపాధ్యాయుల కోసం సైతం ప్రత్యేక కంటెంట్ అందిస్తున్నామని సీఈవో బోధనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పరీక్షల తేదీలను అనుసరించి టెట్ పరీక్షలకు నవంబర్ 18,19వ తేదీలు మంగళ, బుధవారాల్లో లైవ్ ఓరియంటేషన్ తో పాటు మరో 44 రోజులు 200 ఎపిసోడ్స్ ప్రసారం చేయనున్నట్లు సీఈవో తెలిపారు. టి-సాట్ నిపుణ ఛానల్ లో సాయంత్రం 5గంటల నుండి ఏడు గంటల వరకు, విద్య ఛానల్లో ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ప్రతి రోజు నాలుగు గంటల పాటు ప్రత్యేక ప్రసారాలుంటాయని సీఈవో ప్రకటించారు. టీచర్స్ ఎలిజబిలిటీ టెస్ట్ కు అవసరమైన సబ్జెక్టులు చైల్డ్ డెవలప్మెంట్, సైకాలజీ, ఫిజికల్, బయాలాజికల్ సైన్స్, మాథ్స్, సోషల్ స్టడీస్ తో పాటు ఇంగ్లీష్, తెలుగు ఇతర సబ్జెక్టులకు సంబంధించిన డిజిటల్ లెసన్స్ ప్రసారమౌతాయన్నారు. టెట్ పేపర్-1, 2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు టీ-సాట్ అందించే ప్రసారాలను సద్వినియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి కోరారు. టెట్ అర్హత పరీక్ష కోసం టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేసే ప్రత్యేక కంటెంట్ టి-సాట్ శాటిలైట్ ఛానళ్లతో పాటు, టి-సాట్ యాప్, యూట్యూబ్ లో అందుబాటులో ఉంటాయన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి-సాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాధిక్ పాల్గొన్నారు.

## 21న జాతీయ రహదారుల దిగ్బంధం

మొదటిపేజీ తరువాయి..

పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్ కుటుంబానికి పార్టీ తరఫున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్ప్రిం÷-రట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు. మరి కనీసం ఫోన్లు లేని రైతన్నల పరిస్థితి ఏమిటి? ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ అన్నిచోట్ల ఉండదు. మరి ఇలాంటి సందర్భంలో రైతన్నల పరిస్థితి ఏమిటో చెప్పాలి అని కేటీఆర్ అడిగారు. రాష్ట్రంలో భారీగా అకాల వర్షాలు పడినందు వలన పత్తి తేమశాతం ఎక్కువగా ఉన్నది. చలి కూడా గతంలో కంటే ఎక్కువగా ఉన్నది అందుకే పత్తిలో తేమశాతం ఉన్నది. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి 20 నుంచి 22 శాతం తేమ ఉన్న పంటను కూడా కొనిపించాము. కానీ ఇప్పుడు కేవలం 12 శాతం తేమ ఉంటే కూడా కొనుగోలు చేయము అని చేతులు ఎత్తేసింది. రైతులు పంటలు అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే కూడా పట్టించుకునే వారు లేరు కనీసం అడిగే వారు కూడా లేరు. కనీసం ఇప్పటిదాకా లక్ష క్వింటాళ్ల పంట కూడా కొనలేదు. ప్రైవేట్ వాళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పంటను దోచుకుంటున్నది అని అనిపిస్తున్నది. లేకుంటే రైతన్నలకు ఎన్ని సమస్యలు వచ్చిన స్పందించకుండా ఉండదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర రూ. 8,100 రైతుకు దక్కాల్సింది కానీ ఐదారు వేలు కూడా దక్కడం లేదు. సోయాబీన్ అమ్మకానికి సంబంధించి ఫింగర్ ప్రింట్ కావాలని చెప్పి ఒక నిబంధన పెట్టి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. సొంత తల్లిదండ్రుల పేరు మీద ఉన్న పంటలు బిడ్డలు అమ్మాలంటే కూడా కొనుగోలు చేయడం లేదు. పత్తి పంట ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామనే ఒక అర్థరహితమైన నిబంధన పెట్టారు. ఆదిలాబాద్‌లో ఉన్న భూసార పరిస్థితుల వలన పది పదిహేను క్వింటాళ్ల వరకు ఎకరానికి పండుతుంది మరి మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలి. ఈరోజు మేము రైతన్నలను కలవడానికి వెళ్తున్నామని తెలుసుకున్న ప్రభుత్వం నాటకాలు మొదలుపెట్టారు అని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో వీడియో కాన్ఫరెన్స్ అంటూ నాటకాలు మొదలుపెట్టారు. కానీ నిన్న జరిగిన క్యాబినెట్లో 50 శాతానికి పైగా తెలంగాణ జిల్లాలో పండుతున్న పత్తి పంట పైన కనీసం మాట్లాడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు సరఫరా నుంచి మొదలుకొని యూరియా సప్లై దాకా చివరికి పంట అమ్మకానికి సంబంధించి కూడా తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో రైతన్నల పంటలు కొనుగోలు చేసే పరిస్థితులు కూడా లేవు. దేశంలోనే అత్యుత్తమ పంటను పండించే రాష్ట్రం తెలంగాణ కానీ ఇక్కడి తెలంగాణ ప్రభుత్వం మాత్రం పట్టి రైతన్నలను పట్టించుకోవడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశంలో అద్భుతమైన నాణ్యత కలిగిన పత్తి పంట పండుతుంటే కేంద్రంలోని బిజెపి మాత్రం విదేశాల నుంచి పత్తిని దిగుమతి చేయించుకుంటుంది. పైగా ఇప్పటిదాకా ఉన్న దిగుమతి సుంకాలన్నింటిని ఎత్తివేసింది.

## సర్టిఫికెట్ల మంజూరులో జాప్యం వద్దు

- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



లోకేశ్వరం నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : మండల వాసులకు సర్టిఫికెట్ జారీలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు మంగళవారం రోజున మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డు కుల ఆదాయ నివాస సర్టిఫికెట్ల విషయంలో ఎప్పటికప్పుడు ఇవ్వాలని ఒకవేళ పెండింగ్లో ఉంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు భూ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకూడదని ఆయన అన్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నిర్మల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

- న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.
- జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి
- అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18, (ప్రజాజ్యోతి) : మరోసారి జాతీయ వేదికపై నిర్మల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. నిర్మల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. మంగళవారం, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికయ్యింది. అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారి అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వీరందరికీ చెందుతుందని తెలిపారు. అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఉన్నారు. నిర్మల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు స్వీకరించిన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అత్యంత వైభవంగా సహస్ర లింగార్చన

- పవిత్ర కార్తీక మాసాన జన్మకో సహస్ర లింగార్చన
- శ్రీ విద్యా ఉపాసకులు గాడిచర్ల గౌతమ శాస్త్రి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచాంద మండలకేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమం శ్రీ విద్యా ఉపాసకులు గాడిచర్ల గౌతమ్ శాస్త్రి వైదిక నిర్వహణలో జరుగగా ఆలయ అర్చకులు కొండవర్తి ప్రహ్లాద శర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు గౌతమ్ శాస్త్రి మాట్లాడుతూ హరిహరులకు ఇష్టమైన పవిత్ర కార్తీక మాసంలో విశేషంగా సోమవారం ఈ సహస్ర లింగార్చన చేయడం ఎంతో పుణ్యఫలమని అన్నారు. ఈ సహస్ర లింగార్చనలో ఎవరైతే భక్తి శ్రద్ధలతో పాల్గొంటారో వారు ముక్తి పథంలో శివ సాయుజ్యాన్ని పొందుతారని కైలాసాయంత్ర ప్రస్తారంలో 16 ఆవరణాల్లో ప్రమథ గణాలన్నీ ఈశ్వరుని రూపంలోనే కొలువై తమ అనుజ్ఞ నిస్తూ శివ సాయుజ్యానికి దగ్గరచేస్తారని తెలిపారు.సృష్టిలో గల 84 లక్షల జీవరాశులలో ఈ మనవ జన్మ శ్రేష్ఠమైనదని కావున మానవ జన్మను పొందినవారందరూ ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని ఆ పరమేశ్వరుని దివ్య లీలా కృపా కటాక్షాలు పొందాలని గౌతమ్ శాస్త్రి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనగా ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

## రైస్ మిల్లర్లు కోత విధిస్తే కఠిన చర్యలు తప్పవు

- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్





లోకేశ్వరం నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఏదో ఒక రూపంలో కోత విధిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు మండలంలోని రాజుర మన్మథ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు రైతులు ధాన్యాన్ని సక్రమంగా ఎండబెట్టుకొని తేమశాతం 17 మించకుండా చూడాలని సెంటర్ యజమానులకు ఆయన సూచించారు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని పంపిన తర్వాత కూడా రైస్ మిల్లర్లు కోత వేధిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు గన్ని సంచులు సరిపడా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని ఆయన తెలిపారు ఈయన వెంట తాసిల్దార్ భోజన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులున్నారు.

## ఉదయం నుంచే ఉట్నూర్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఆర్జి దారుణ సందడి



పరిష్కార దిశలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్





ఖానాపూర్ నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచే ప్రతిరోజు ఆర్జీదారుల సందడి నెలకొంది లీడర్ల ప్రమేయం లేకుండా నేరుగా వ్యక్తిగతంగా కలిసి తమ సమస్యలను సదకా బాధకాలను వివరిస్తే వెంటనే స్పందించి సమస్య పట్ల సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరిస్తూ అవసరమైతే తన లెటర్లను సంబంధిత అధికారులకు సంబంధిత సమస్య పట్ల వాకప్ చేసి సమస్యలు తీర్చడంలో సిద్ధ హస్తుడుగా ఆదివాసి పోరు బిడ్డ మెలుగుతు న్నారని ప్రజలు వ్యాఖ్యానించారు. వారంలో నాలుగు రోజులు సోమ మంగళ బుధ గురువారాలు పుట్లూరు క్యాంపు కార్యాలయంలో ఉండగా క్యాంపుకార్యాలయంలో శుక్ర శని ఆదివారాలు ఖానాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఉంటూ ఖానా పూర్ పాత తాలూకా మండలాలకు సంబంధించిన ఖానాపూర్, పెంబి దస్తురాబాద్, కడెం, ప్రజల సమస్యల్ని వ్యక్తిగతంగాను ఇతర వైద్య విద్య ఉద్యోగపర సమస్యలను సైతం వింటూ సానుకూల స్పందన కల్పిస్తూ పని చేయడానికి సహకరిస్తున్నారని పలువురు వ్యాఖ్యానించారు.

**పట్టణ రోడ్డు వైడనింగ్ పనులు పూర్తి చేయాలి :** గత ప్రభుత్వంలో పనులు ప్రారంభించి మధ్యంతరంగా పెండింగ్ లో ఉన్న రోడ్డు వెడల్పు పనులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన పెండింగ్లో ఉన్న పట్టణా శాశ్వతరోడ్డు వెడల్పు పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరుతున్నారు ట్రాఫిక్ సమస్య జటిలమై ఇరుకైన రోడ్ల వల్ల వాహనాలు బస్సులకు పాదాచార్లకు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు సంవత్సరకాలంలో అనేక ప్రమాదాలు జరిగి ఒకరిద్దరు ప్రాణాలు సైతం కోల్పోయిన సంఘటనలు ఉన్న దృశ్య యుద్ధ ప్రతి పాదికన పనులు ప్రారంభించాలని కోరుతున్నారు ఈ తరుణంలో ఖానాపూర్ పట్టణం లోని కొందరు గృహస్తులు, వ్యాపారదారులు కోర్టును ఆశ్రయిస్తూ స్టే తీసుకువచ్చిన వాళ్లు సైతం స్వచ్ఛందంగా సహకరించి పనులు అయ్యేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు ఈ మేరకు మున్సిపల్ శాఖ తరపున వాళ్లకు నోటీసు కూడా ఇటీవల జారీ ఇటీవలఅయినట్లు తెలిసింది ఎమ్మెల్యే గతంలో కోర్టును ఆశ్రయించిన వారితో సైతం మాట్లాడి పనులు జరిగేటప్పుడు సహకరించాలని కోరిన సందర్భంలో సహకరిస్తామని వాళ్లు హామీ ఇచ్చినట్లు తెలిసింది ఏది ఏమైనా రోజురోజుకు ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న ఖానాపూర్ పట్టణ ప్రజలకు ఇబ్బందులు తొలగించే రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సిన బాధ్యత స్థానిక జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులతో పాటు ఎమ్మెల్యే పై ఉందని పట్టణ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

## చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి



జన్నారం, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయం లో చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కోరుతూ ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 23న ఉట్నూరులో ఆదివాసుల ధర్మ యుద్ధం పేరిట నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన చలో ఉట్నూర్ గోడప్రతులను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి లంబాడా సోదరులు చట్ట విరుద్ధంగా ఆదివాసి తెగలకు అందవలసిన రిజర్వేషన్లు, విద్యా, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, అభివృద్ధి సంక్షేమ పథకాలను వారే అనుభవిస్తూ నేడు ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న ఉట్నూర్ లో పెద్ద ఎత్తున నిర్వహించే సభకు పెద్ద ఎత్తున ఆదివాసీలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు సోనేరావు, సీడం కాళీ, మండాడి నానేశ్వర్, యశ్వంతరావు ,గంగుపటేల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సౌకర్యాలు కల్పించాలి



జన్నారం, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ సెంటర్ నిర్వాహకులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండల కేంద్రంలోని పోనకల్ రైతు వేదికలో రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, ఐకెపి, సోసైటీ, డిసిఎంఎస్ సిబ్బంది మరియు సెంటర్ ఇన్చార్జిలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో అంజిత్ కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతు వారిగా సీరియల్ నెంబర్ తో రిజిస్టర్ కచ్చితంగా ఉంచాలని, ఎఫ్ ఎ క్యూ వడ్లను మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు కూపన్ ఇచ్చిన వడ్లను కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవాలని సెంటర్ ఇన్చార్జిలోకి సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించే లారీలను అటవీశాఖ చెక్పోస్టుల నుండి 24 గంటలు మండలానికి రాకపోగా అనుమతించాలని అంతే కాకుండా చెక్ పోస్టుల వద్ద డబ్బులు వసూలు చేయకుండా దాన్యం తరలింపులో రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలని సెంటర్ ఇన్చార్జిలు తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా, ఇట్టి విషయంపై డివిజన్ ఫారెస్ట్ అధికారితో మాట్లాడే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మల్యాల త్రిసంధ్య, సయ్యద్ అక్రమ్, లవన్ కృష్ణ, సాయి, కొడిమ్యాల దివ్య ఆర్ఐ భాను చందర్, పొనకల్ మరియు చింతగూడ సొసైటీ సీఈఓలు, ఐకెపి ఎపిఎం,సిసి, డీసీఎంఎస్ నిర్వహకులు, సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు : జిల్లా ఎస్పీ



ఆసిఫాబాద్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : ఆసిఫాబాద్ జిల్లాలో వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, వీలైనంతవరకు వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా ఉండాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రజలకు పలు సూచనలు చేశారు.పొగమంచు కారణంగా రహదారులపై ఎదురు నుంచి వచ్చే వాహనాలు, పాదచారులు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు.ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంటుందని అన్నారు. అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు మానుకోవాలని ప్రజలకు ఎస్పి విజ్ఞప్తి చేశారు. పొగమంచు ఎక్కువగా ఉన్న సందర్భాల్లో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. వాహనాలను వేగంగా నడపకూడదని, శ్రద్ధగా, నిదానంగా ప్రయాణించాలని సూచించారు. తక్కువ వీక్షణ సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు స్పష్టంగా కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి ఫాగ్ లైట్లను ఉపయోగించాల్సిందిగా కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవాలని, ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేయాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.అత్యవసర సమయంలో డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు.

## 23న ఛలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయండి



లక్షెట్టిపేట, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): లంబాడలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ తో ఈ నెల 23న చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు కోరారు. మంగళవారం లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నామన్నారు. వలస వచ్చిన లంబాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలనే ఏకైక డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మయుద్ధం పేరిట ఆదివాసిల భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు అన్ని ఆదివాసీల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సూర్ పటేల్, మండల ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మెస్రం ఛత్రు, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల శంకరయ్య, సాంస్కృతిక కార్యదర్శి బద్ది ధర్మయ్య, నాయకులు తొడప అచ్యుత్ రావు, కుర్సింగే విజయ్ కుమార్, కుర్సింగే రాము, బద్ది శ్రీనివాస్, ఆత్రం లింగా రావు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రెండో విడత రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రోత్సాహకం



- తెలంగాణకు చెందిన అభ్యర్థులందరూ అర్హులే
- గతంలో దరఖాస్తు చేసుకోలేని అభ్యర్థులకు అవకాశం
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

మంచిర్యాల, 18, నవంబర్ (ప్రజాజ్యోతి) : సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు శుభవార్త. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంలో భాగంగా సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు లక్ష ప్రోత్సాహకం కోసం అరులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. ఈ పథకంలో భాగంగా గతంలో మెయిన్స్ కు ఎంపికై ఇప్పటికే లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందుకున్న వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని, తెలంగాణకు చెందిన ఇతర అభ్యర్థులు ఎవరైనా ఇంటర్వ్యూలకు ఎంపికైతే వారికి కూడా ఈ ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు తెలిపారు. సమాచారం లేకపోవడం వల్ల తాము దరఖాస్తు చేసుకోలేదని, సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యామని, తమకు ఆర్థిక ప్రోత్సాహకం అందించాలని పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారని, ఈ నేపథ్యంలో వారికి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అభ్యర్థులు తమ దరఖాస్తులను, వివరాలను ఈ నెల 21 లోపు హైదరాబాద్ సింగరేణి భవన్ లో అందజేయాలని కోరారు. త్వరలో అరులందరికీ రెండో విడత లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు తెలిపారు.

**తెలంగాణ యువతకు చేయూతగా రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం..** గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం ద్వారా మొదటగా మెయిన్స్ కు ఎంపికైన 140 మందికి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేయగా, వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలకు ఎంపికైన 20 మందికి మరో విడతగా లక్ష చొప్పున సాయం అందించగా, వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో టాపర్ గా నిలిచిన 11 వ ర్యాంకర్ కూడా ఇందులో ఉన్నారని వివరించారు. ఈ ఏడాది ప్రిలిమ్స్ పాసైన 202 మందికి ఆర్థిక చేయూత అందించగా, 43 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారన్నారు.

## ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల భద్రత, సురక్షిత ప్రయాణం మొదటి ప్రాధాన్యత

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




మంచిర్యాల, 18, నవంబర్ (ప్రజాజ్యోతి) : వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా, రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలానే సదుద్దేశంతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం లో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని, రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుం టున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ అలాగే లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, మితిమీ రిన అతివేగం వంటి ఇతర కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11 గంటల తరువాత అవసరం లేని, ప్రయాణాలు చేయకుండా, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను సీపీ విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనా లను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ కావున రోడ్లు, హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ప్రజలు, వాహనదారులు పాటించాల్సిన ముఖ్య సూచనలు :** అత్యవసర పరిస్థితుల్లో తప్ప రాత్రి ఆలస్యంగా ప్రయాణాలు చేయడం మానుకోవాలని, రోడ్ల పక్కన, నేషనల్ హైవేలు, జంక్షన్లు మరియు సర్వీస్ రోడ్లపై వాహనాలను పార్క్ చేయకూడదని, వాహనంలో సాంకేతిక లోపం కారణంగా నిలిపివేయాల్సి వస్తే వెంటనే హెచ్చరిక లైట్లు ఆన్ చేసి, సహాయం కోసం హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ, భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.

## బిఆర్ఎస్ పోరుబాటలో పాల్గొన్న మంచిర్యాల మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాల ,18,నవంబర్ (ప్రజాజ్యోతి) : అదిలాబాద్ మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి రైతుల సమస్యల పై మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, మంచిర్యాల మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి కృషి: జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నవంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం కలెక్టర్ చాంబర్లో సీనియర్ సిటిజన్ ఫోరం నేతలు,సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈనెల 19న గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో వయోవృద్ధుల దినోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సునంద, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు,ఎన్జీవో ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### పబ్లికేషన్ విజయ్ విజ్ఞాన్

## తెలంగాణ గురుకుల పుస్తక ఆవిష్కరణ

– సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 18:** తెలంగాణ గురుకుల పబ్లికేషన్ విజయ్ విజ్ఞాన్ పుస్తక ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ పార్టీ ఐజ మాజీ సింగల్ విండో సంకాపురం రాముడు,జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయ్ విజ్ఞాన్ పబ్లికేషన్ రచయిత అజయ్,మానిష,స్వప్న వారి తెలంగాణ గురుకుల ఉమ్మడి పాఠశాల 5 వ తరగతి ప్రవేశ పరీక్ష పుస్తకాలను సంకాపురం రాముడు ఆవిష్కరించి రచయితలకు మరియు వారి తల్లిదండ్రులకు శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ల అధ్యాపకులు,అఖిల పక్షం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటిపొర వైద్య శిబిరం విజయవంతం

– ముఖ్యఅతిథి అండపల్లి రామకృష్ణారెడ్డి



**నాగర్ కర్నూల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత శ్రీ అండపల్లి జలంధర్ రెడ్డి గారి సహకారంతో శంకర నేత్రాలయం చెన్నై వారు సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటిపొర వైద్య శిబిరం ఈనెల 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అండపల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఈ యొక్క శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని టెస్టులను చేయించుకుని అవసరమైన 85 మందికి ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ యొక్క శిబిరంలో దాదాపు 1000 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ యొక్క కంటి పొర ఆపరేషన్ చేయించుకున్న వాళ్లకు అద్దాలు మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లింగాల మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. కాగా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలంధర్ రెడ్డి గారి యొక్క సోదరుడు రామకృష్ణారెడ్డి విచ్చేసి ఆపరేషన్ చేసుకున్న వారికి మందులు అద్దాలు ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ రాజు డాక్టర్ బన్నాల రేనయ్య రామచందర్ జగన్ రామాంజనేయులు శీను ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు సామూహిక ప్రతిజ్ఞ

– నషాముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి – జిల్లాలో విస్తృత కార్యక్రమాలు





**మహబూబ్ నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడిల్లో మాదక ద్రవ్యాల నిరోధంపై సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు అన్ని విభాగాలు ఏకకాలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మెప్మా పి.డి. యూసుఫ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజన్న, పట్టణ స్వయం సహాయక సంఘాల సి.ఓ.లు, ఆర్.పి.లు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో కూడా ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఇందులో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వన్ టౌన్ సిఐ అప్పయ్య, ప్రిన్సిపాల్ భగవంత్ చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## "దృష్టి" సమగ్ర స్క్రీనింగ్‌తో ఆరోగ్య సేవలు మరింత బలోపేతం

– కంటి చూపు సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** మధుమేహం కారణంగా సంభవించే కంటి చూపు సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించి, "దృష్టి" కార్యక్రమంతో సమగ్ర స్క్రీనింగ్ ద్వారా ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బండారు నగర్ లో ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో, ఇందిరానగర్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న మధుమేహ దృష్టి ఉచిత శిబిరాలను సందర్శించి రెటినోపతి స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మధుమేహ రోగులకు రెటినోపతి స్క్రీనింగ్ కార్యకలాపాల పురోగతిని సమీక్షించి, కంటి చూపు రక్షణలో ఈ కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. మిషన్ మధుమేహ దృష్టి స్క్రీనింగ్‌ను వేగవంతంగా నిర్వహించి, ప్రతి అర్హుడికి పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో మధుమేహం ఉన్న రోగులు అందరినీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్న శిబిరానికి తీసుకువచ్చే బాధ్యత ఆశ వర్కర్ల పై ఉందని ఆదేశించారు. అందర్నీ శిబిరానికి తీసుకువచ్చి స్క్రీనింగ్ నిర్వహించినప్పుడే కార్యక్రమం లక్ష్యాన్ని సాధించగలమని కలెక్టర్ సూచించారు. స్క్రీనింగ్ కోసం వచ్చే రోగులను ఎక్కువ సేపు వేచి ఉండనీయకుండా త్వరగా స్క్రీనింగ్ పూర్తి చేసి వారికి నివేదిక ఇచ్చి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.

**భవన నిర్మాణ పనుల పరిశీలన**

జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నూతన భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన వసతిగృహ భవనాన్ని జనవరి 26వ తేదీ లోపు ప్రారంభానికి సిద్ధమయ్యేలా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ సంబంధిత గుత్తేదారుకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రామచంద్రరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

– ఆరోగ్య సేవల్లో లోపాలుంటే చర్యలు తప్పవు – పీఎచ్‌సీలో రికార్డులు సదుపాయాల పరిశీలన – నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** బిజినపల్లి మండలంలోని మంగనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారంఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, రికార్డు నిర్వహణపై కలెక్టర్ వివరంగా పరిశీలించారు. ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని సదుపాయాలు, సిబ్బంది ప్రవర్తన, వైద్య సేవల నాణ్యతపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కొరకు వచ్చే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మరియు విధులకు సంబంధించి సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు నాణ్యంగా ఉండాలని, పీఎచ్‌సీల్లో ఎలాంటి నిర్లక్ష్యం జరగరాదని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులకు ఇవ్వాల్సిన వైద్య సేవలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అత్యవసర మందుల నిల్వ, ల్యాబ్ పరీక్షలు, స్టాఫ్ డ్యూటీ రోస్టర్ వంటి అంశాలను, ఆసుపత్రి ప్రాంగణాన్ని మరియు పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తద్వారా రోగులకు మరియు సందర్శకులకు మెరుగైన వాతావరణం లభిస్తుందని కలెక్టర్ సూచించారు. సేవలలో లోపాలు ఏమైనా కనిపిస్తే వెంటనే సరిచేసుకోవాలని, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ చెప్పారు. స్థానికుల నుంచి ఆరోగ్య కేంద్రం పనితీరుపై అభిప్రాయాలను తెలుసుకొని, అవసరమైన మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో లోపాలు ఉంటే తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. కలెక్టర్ వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

### యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే

## మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్









**గద్వాల నవంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల,వినియోగంపై అవగాహన, మరియు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం 15 ఆగస్టు 2020 నుంచి నషాముక్త్ భారత్ అభియాన్‌ను దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాలు పూర్తిగా డ్రగ్స్ రహిత భారతదేశంలో స్వేచ్ఛగా జీవించాలన్నదే నషాముక్త్ భారత్ అభియాన్ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ అభియాన్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా,జిల్లా వ్యాప్తంగా మరింత విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.మాదక ద్రవ్యాలు వ్యక్తి ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ సౌఖ్యాన్ని,సమాజ స్థిరత్వాన్ని కూడా దెబ్బతీస్తాయని తెలిపారు. అందువల్ల యువతను క్రీడలు, చదువు మరియు మంచి అలవాట్లు అలవర్చుకొనేలా ప్రోత్సహించడం అత్యంత అవసరమని అన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని మహమ్మారి వ్యసనాల నుండి బయట పడే విధంగా పునరావాస కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు.ప్రతి నెలా మాదకద్రవ్యాల నియంత్రణపై సమావేశాలు నిర్వహిస్తూ,అవసరమైన చర్యలు చేపట్టి పరిస్థితులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని,ప్రజలను ప్రధాన భాగస్వాములను చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న నషాముక్త్ భారత్ అభియాన్‌ను అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఏ ఓ భూపాల్ రెడ్డి,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత స్ఫూర్తితో దేశ అభివృద్ధికి కృషి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు















**గద్వాల నవంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** దేశ సమగ్రతను కాపాడేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధైర్య సాహసాలు మనందరిలో ప్రతినిత్యం ఐక్యత స్ఫూర్తిని కలిగిస్తాయని,ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.దేశ తొలి ఉప ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రిగా పనిచేసిన భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని కేంద్ర యువజన,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏక్ భారత్,ఆత్మ నిర్భర భారత్ నినాదంతో,నెహ్రూ యువ కేంద్రం మహబూబ్ నగర్ వారి సహకారంతో మంగళవారం గద్వాల తేరు మైదానం నుంచి పట్టణ పురవీధుల మీదుగా యూనిటీ మార్చ్ (జిల్లాస్థాయి ఐక్యత పాదయాత్ర) నిర్వహించారు.ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నర్సింగరావు పాల్గొని నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,భారతమాత, వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూజలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించుకుంటూ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పాదయాత్రలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ జీవిత చరిత్ర పుస్తకాలు చదివితే ఆయన గురించి మరిన్ని విషయాలు తెలుస్తాయన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో బ్రిటీష్ వాళ్లు దేశ విభజన చేయడంతో గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 565 సంస్థానాలలో హైదరాబాద్, జునాగడ్,కాశ్మీర్ రాజులు భారత యూనియన్ లో తమ సంస్థానాలను కలిపేందుకు నిరాకరించడంతో సర్దార్ చాకచక్యంగా వ్యవహరించారన్నారు.ఆయన కృషి ఫలితంగానే నేడు మన దేశం ఐక్యతతో విరాజిల్లుతోందని చెప్పారు.దేశవ్యాప్తంగా పలు కులాలు, మతాలు,జాతుల ప్రజలు నివసిస్తున్నప్పటికీ,వివిధ సంస్కృతి సంప్రదాయాలు కలిగిన,అనేక భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నప్పటికీ ఎలాంటి వైరుధ్యాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తూ కలిసికట్టుగా జీవిస్తున్నామన్నారు.ఏక్ భారత్, ఆత్మ నిర్భర భారత్ నినాదంతో 2047 సంవత్సరం నాటికి మన దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.ఇప్పుడు విద్యార్థులు గా ఉన్న పిల్లలే అప్పటివరకు యువతగా మారి దేశాభివృద్ధిలో తన వంతు కీలకపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎన్నో త్యాగాలు చేసిన నాయకులను స్మరించుకుంటూ,దేశ సమైక్యతకు బాటలు పరిచిన గొప్ప వాళ్లను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం అదనపు కలెక్టర్ నిర్వాహకులతో కలిసి జెండా ఊపి ఐక్యత పాదయాత్ర ను ప్రారంభించారు.పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ మార్చ్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథీ,ఇతర కళాకారులు దేశభక్తి,భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.డ్రగ్స్,మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,రాష్ట్రీయ ఏకత దివస్ పై విద్యార్థులు, యువత తో వేరువేరుగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి కోటా నాయక్,గద్వాల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,పాదయాత్ర కమిటీ కన్వీనర్ బండల వెంకట్ రాములు,కో కన్వీనర్ అనిల్ కుమార్,ఇతర అధికారులు, యువత,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

• కేడీసీలో సర్దార్‌టి150 యూనిటీ మార్చ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ • హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్









**హనుమకొండ 18 నవంబర్ (ప్రజాజ్యోతి) :** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్‌టి150 ఐక్యత పాదయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు.అలాగే డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దడానికి భారత ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను యువతకు చేయించారు. అనంతరం కలెక్టర్ జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించడం జరిగింది. ఐక్యత పాదయాత్ర కేడీసీ కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పోలీస్ కమిషనరేట్ మీదుగా అంబేద్కర్ సర్కిల్, కాళోజి కూడలి, ఏకశిలా పార్క్, బాలసముద్రం, హనుమకొండ బస్ స్టేషన్ మార్గం నుండి తిరిగి కేడిసి కాలేజ్ గ్రౌండ్స్‌కు చేరింది. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కాకతీయ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్, కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్స్‌వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ ఇస్తారి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ అప్పయ్య, ప్రభుత్వం చే నామినేట్ అయిన మెంబర్స్ జయంత్ లాల్, సాంద్ర మధు, తీగల భరత్, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి నుండి 10 టి, 4 ఎయిర్, 1 సి టి ఆర్, 8%ఊ% బెటాలియన్స్, అలాగే మెప్మా మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 2000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ 18 నవంబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ లోని డీసీసీ బ్యాంక్ లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు– ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, టీ ఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హనుమకొండ జిల్లాలోని సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా లోని డీసీసీ బ్యాంక్ లోని ఆడిటోరియంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అతిథిగా టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. సహకార సంఘాలు, సమాఖ్యలు కలిసికట్టుగా ఉన్నప్పుడే సహకార వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వ్యక్తులు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సహకార రంగంలో ఏర్పాటైన అమూల్ విజయ ప్రస్థానం గురించి కలెక్టర్ ప్రస్తావించారు. పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి అమూల్ అనేది ఎంత పెద్ద బ్రాండ్ అనేది అందరికీ తెలుసునని, వర్గీస్ కురియన్ ప్రోత్సాహంతో 250 మంది రైతులతో అమూల్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి ప్రారంభించారని పేర్కొన్నారు. ఈరోజు మన దేశం పాల ఉత్పత్తి ఎగుమతిలో ప్రపంచం లోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. సహకార సొసైటీతోనే ఈ ఘనత లభించిందన్నారు. అమూల్ వార్షిక ఆదాయం సుమారుగా 70 వేల కోట్లకు చేరిందన్నారు. సహకార రంగంలో అమూల్ ప్రముఖంగా నిలిచిందన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు సహకార రంగంతో అగ్రగామిగా నిలిచిన అమూల్ ను ఆదర్శంగా తీసు కోవాలన్నారు. అదేవిధంగా హనుమకొండ జిల్లాలో ముల్కనూర్ సొసైటీ, రాష్ట్రంలో ఉన్న విజయ డైరీ సహకార రంగంలో విజయవంతంగా సాగుతూ స్థిరంగా నిలబడ్డాయని అన్నారు. ఇదే విజయ పరంపరను సొసైటీలు కొనసాగించాలని ఆకాంక్షించారు. తాను కొత్తగా జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పుడు జిల్లా సమాఖ్య, ఎఫ్ పీ ఓ లతో సమావేశం నిర్వహించి సొసైటీల పనితీరు ఎలా ఉందని, ఎలా సాగుతున్నాయని అడిగినట్లు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తున్నట్లు వారు చెప్పారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అవసరాల మేరకు సొసైటీలు ఏమేమి చేయవచ్చుననే పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. యువత సృజనాత్మక ఆలోచనలు, మెలకువలను కలిగి ఉంటారని.సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలలో జన బలం, డబ్బులు ఉన్నాయి కాబట్టి యువతను కలుపుకొంటే చాలా ప్రాజెక్టులనూ చేపట్టవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా వినూత్నంగా సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలతో పెట్రోల్ బంకులు సెరికల్చర్ యూనిట్లు, సోలార్ యూనిట్లు పెట్టిస్తున్నట్లు చెప్పారు. క్రియేటివిటీ, ఇన్నోవేషన్ కు హద్దే లేదని అన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు ఇదే విధంగా ముమ్ముందు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు సొసైటీలకు అంద జేస్తామన్నారు. 72వ అఖిలభారత సహకార వారోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ దేశంలో సహకార వ్యవస్థ విజయ వంతంగా సాగు తుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ ఆదర్శంగా సాగుతుందన్నారు. సహకార సంఘాలు, సహకార బ్యాంకులు లాభాలబాటలో పయనిస్తున్నాయని అన్నారు. రైతులు, మహిళలు, యువత, వ్యాపారులకు వరంగల్ డీసీసీబీతో పాటు రాష్ట్రంలోని మరో తొమ్మిది డీసీసీ బ్యాంకులు రుణాలను అందించి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సహకార సంఘాలలో సభ్యత్వాలను ఇచ్చేందుకు ప్రణాళికలను రూపొంది స్తున్నామని అన్నారు. సహకార రంగాన్ని స్ఫూర్తిగా నిలుపుదామన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని తెలిపారు. ఈ సమావేశంలో సహకార సంఘాల సిఎండి అన్నపూర్ణ మాట్లాడుతూ కమర్షియల్ బ్యాంకులు మాదిరిగానే సహకార బ్యాంకులు విజయవంతంగా సేవలు అందించాలన్నారు. దేశ సంపదగా ఉన్న యువతను సహకార సంఘాలలో భాగస్వాములను చేసి సహకార రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. డీసీసీబీ సీఈఓ వజీర్ సుల్తాన్ మాట్లాడుతూ తమ సంస్థల రుణాలతోనే పలు మహిళా సమాఖ్య లు విజయవంతంగా నడుస్తున్నాయని, స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. వేరే రుణాలు అవసరం లేదనే మహిళా సమాఖ్యలు ఇక్కడ విజయవంతంగా నడు స్తుండడం చూశానని పేర్కొన్నారు. సహకార శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా సాగుతున్న సంఘాలు, వాటి పనితీరును జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, సహకార వారోత్సవాల గురించి కెడిసీ ప్రిన్సిపల్ యాకూబ్ నాయక్ వివరించారు. పలు మహిళా సమాఖ్య ప్రతినిధులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్నది విధానం గురించి వివరించారు. వివిధ రంగాల్లో కనపరిచిన సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డిజిఎం చంద్రశేఖర్, హనుమకొండ డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, ఇతర అధికారులతో పాటు వివిధ సహకార సంఘాలు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పాలనకు కేరళ ఆదర్శం

- సీపీఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలకు తరలిరావాలి
- సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి
- హనుమకొండకు చేరిన బస్సు సీపీఐ ప్రచార జాతా
- ముల్కనూర్, ఎల్కతుర్తిలో స్వాగతం పలికిన శ్రేణులు





**ఎల్కతుర్తి నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో కమ్యూనిస్టుల పాలనకు కేరళ రాష్ట్రమే ఆదర్శం అని సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రచార జాతా ముల్కనూర్‌లోని ఎల్లమ్మ దేవాలయం నుండి బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్దకు కమ్యూనిస్టు కళాబృందాలు, సిపిఐ కార్యకర్తలు, ప్రజలు డప్పు చప్పులతో కళాబృందాల ఆటపాటలతో చేరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ నాయకులు పూల మాల వేశారు. అనంతరం,ఎల్కతుర్తి,ఎల్లాపూర్ మండలంలో జాతాకు సీపీఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ సీపీఐ కి ఉన్న పోరాటాల చరిత్ర దేశంలో మరే పార్టీకి లేదన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని కొట్లాడి నటువంటి మొట్టమొదటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, బ్రిటిష్ వారు పాలన నుంచి విముక్తి పొందాలని, పరాయి పాలన వద్దు స్వపరిపాలనే ముద్దని ఆనాడు కొట్లాడిందని తెలిపారు. ఇప్పుడు ఉన్నటువంటి పార్టీలు సిపిఐ కి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు లేరని ఎద్దేవా చేస్తున్నాయని ఇప్పటివరకు దేశంలో కమ్యూనిస్టులు పరిపాలించి నటువంటి కేరళ రాష్ట్రం పూర్తి అక్షరాస్యత సాధించిన రాష్ట్రమని, అక్కడ ప్రజలకి ఇండ్లు, విద్య, వైద్యాన్ని అందించి పేదరికం లేకుండా చేశామని, దేశంలో పేదరికం లేని ఒకే ఒక్క రాష్ట్రం కేరళ అని, దాని పరిపాలన చేసింది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని, ఇన్ని దశాబ్దాలుగా పరిపాలిస్తున్న పార్టీలు పేదరికం లేకుండా ఒక్క రాష్ట్రాన్ని చేయలేక పోయాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇందుర్తి, హుస్నాబాద్ ను సాగునీరు కోసం గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్ల కోసం శంకుస్థాపన చేసి కొట్లాడం జరిగిందని తదనంతరం వచ్చినటువంటి ఎమ్మెల్యేలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారి 16 సంవత్సరాలనుండి సాగునీటిని అందించలేకపోయారని పేర్కొన్నారు. సాగునీరు తాగునీరు రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు వేతనాల గూర్చి నిరుపేదలకు ఇండ్ల స్థలాల గూర్చి పోరాటం చేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయస్థాయిలో ముగింపు ఉత్సవాలను ఖమ్మంలో జరుపుకోబోతున్నామని అన్నారు. కొమురం భీం సమాధి అయినటువంటి జోడేఘాట్ నుండి ప్రారంభమైన సీపీఐ జాతా భద్రాచలం ఖమ్మం జిల్లా వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. 100 సంవత్సరాల పాటు నిస్వార్థంగా పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడిన పార్టీ ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీనే అని, చాలావరకు వంద సంవత్సరాలలో కొన్ని పార్టీలు పుట్టుకొచ్చాయి. మరికొన్ని కనుమరుగై పోయాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు అధికారం కోసం కుర్చీల కోసం కొట్లాడే పార్టీలని, కేవలం పేద ప్రజల కోసం కొట్లాడే పార్టీ పేద వారికి భూమి కోసం కొట్లాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. మన దేశం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా నేటికీ మనదేశంలో ఆరు కోట్ల మంది చిన్న పిల్లలు బాల కార్మికులుగా ఉన్నారని, ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని, ప్రైవేట్ విద్యతో ప్రైవేట్ స్కూల్స్ కోట్ల రూపాయలు దోచు కుంటున్నాయని,విద్య ఒక వ్యాపారం అయిపోయిందని, ఈ దేశంలో పుట్టిన పేదవాడికి సమానంగా ప్రభుత్వ విద్య అందించాలని కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కొట్లాడిన పార్టీ అని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కొట్లాడే పార్టీ ఎర్రజెండా పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,సిరబోయిన కరుణాకర్,మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, బాషబోయిన సంతోష్, కర్రె లక్ష్మణ్,నేదునూరి రాజమౌళి, ఆదరి రమేష్, మంచాల రమాదేవి, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, బోడ బాలరాజు, రావుల తిరుపతి, సుంచు కుమారస్వామి చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే తక్కల్లపల్లి శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి. కలవేని శంకర్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐ నాయకులు మారుపాక అనిల్ కుమార్ మణికంఠ రెడ్డి పల్లె నరసింహ కన్నం లక్ష్మీనారాయణ నేదునూరి జ్యోతి కర్రె బిక్షపతి ఆదర్ శ్రీనివాస్ మండ సదాలక్ష్మి మధ్యల ఎల్లేష్ తోట బిక్షపతి స్థిరబోయిన కరుణాకర్ ఊట్కూరి రాములు కర్రే లక్ష్మణ్ మర్రి శ్రీనివాస్ కామెర వెంకటరమణ శనిగరపు రాజ్ కుమార్ మరి విజయ్ గడ్డం రాజనర్స్ నకిర్త ఓదెలు జక్కు రాజు గౌడ్ నిమ్మల మనోహర్ తండ మొండయ్య బొంత మల్లయ్య వేముల కృష్ణ తులసి రామ్ మోహన్ రెడ్డి గడ్డం లలిత తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ - ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 18 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన మాజీ ఉప సర్పంచ్ పొన్నబోయిన యాదమ్మ మరియు అబ్బరబోయిన ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసారు. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, స్థానిక నాయకులు అయిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ చేల్లోజ్ రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగల సుధాకర్, మాజీ సర్పంచ్ లు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, పార్టీ ముఖ్య నాయకులు గజేందర్ రెడ్డి, పాపయ్య, గడ్డం సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూత

– మానస్ హెచ్ఓసి సంస్థ




**హనుమకొండ 18 నవంబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండకు చెందిన బీటెక్ (ఏఐఎంఎల్) 3వ సంవత్సరం విద్యార్థి యష్ వర్ధన్ (జయముకి ఇంజనీరింగ్ కాలేజ్) కాలేజీ ఫీజు కోసం 40,000 అందించింది. యష్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. న్యూరాలజికల్ సమస్యలతో ఆయన తండ్రి పని చేయలేకపోతుండగా, తల్లి ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తూ తక్కువ వేతనంతో కుటుంబాన్ని నడుపు తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా యష్ తన చదువుపై నిబద్ధతతో ముందుకు సాగుతున్నాడు. గత సంవత్సరం 2వ సంవత్సరం ఫీజు 40000 రూపాయల సహాయం చేసిన మానస్ హెచ్ ఓ సిత సంవత్సరం కూడా యష్ పరిస్థితులను పరిశీలించి మూడవ సంవత్సరం ఫీజు 40,000ను చెల్లించింది. సంస్థ ప్రతినిధులు లక్షిత్, మహేష్ మాట్లాడుతూ.. "ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కాకూడదు. ఇలాంటి విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని తెలిపారు. సంప్ర దించవలసిన వెబ్ సైట్ www.manushhoc.org. వెబ్ సైట్‌ను సందర్శించాలని సంస్థ ప్రతినిధులు తెలియచేశారు.

## డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం...

మున్సిపల్ కమిషనర్ కే సుష్మ





**పరకాల, నవంబర్ 18, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సుష్మ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలు సమాజాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెప్మ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి హై స్కూల్‌లో సైకిళ్ళ పంపిణి

– బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్




**భీమదేవరపల్లి నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని "మోడీ గిఫ్ట్"గా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని భవిష్యత్తులో సంజయ్ గర్వపడేలా ఉండాలని ఆకాంక్షించారు. మోడీ తీసుకున్న నిర్ణయాలు దేశంలో సాధారణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయి. మోడీ సేవలు ఆదర్శప్రాయమైనవి అని తెలిపారు. కష్టపడి చదివితేనే జీవితంలో సుఖం ఉంటుందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు సేవ చేయాలని సూచించారు. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మోడీ కిట్ స్కూల్ బ్యాగులు కిట్టు రాబోయే రోజుల్లో ఇస్తా అని చెప్పడం జరిగింది . రాబోయే మూడు సంవత్సరాలు ఇప్పుడున్న 7. 8.9. క్లాసులు పిల్లలకు సైకిల్ ఇస్తా అని మాట ఇవ్వడం జరిగింది. బావి భవిష్యత్తులో మీరంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలని బండి సంజయ్ కుమార్ ఆశయాన్ని నెరవేర్చాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని సునీత రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్,ఉషాకోయిల కిషన్,పోడేటి బిక్షపతి,శనిగరపు ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్,దాట్ల మధుకర్, తాళ్లపెల్లి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**రాయపర్తి నవంబర్ 18 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లారాయపర్తి మండలంలోని రాయపర్తి గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామ సీనియర్ నాయకులు మచ్చ అశోక్, గ్రామ మహిళ ఆకారపు కమలమ్మ, బండారి రమ కుటుంబాలను మంగళవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు. ఆనంతరం గణేష్ కుంట తండా గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సోషల్ మీడియా వారియర్ అశోకుని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన భావు సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, సూర్య తండాలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. జయరామ్ తండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన హన్సిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం అందించారు. పార్టీ పరంగా ఆదుకుంటామని హన్సితకు కృత్రిమ కాలు అమర్చేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రతి కుటుంబాన్ని వేర్వేరుగా సందర్శించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, వారికి అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగల యాదగిరి నర్సయ్య మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, ఆకుల సురేందర్ రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, నయీమ్, వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు ప్రజలు మహిళలు మండల నాయకులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

– ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 18 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన మాజీ ఉప సర్పంచ్ పొన్నబోయిన యాదమ్మ మరియు అబ్బరబోయిన ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసారు. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, స్థానిక నాయకులు అయిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ చేల్లోజ్ రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగల సుధాకర్, మాజీ సర్పంచ్ లు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, పార్టీ ముఖ్య నాయకులు గజేందర్ రెడ్డి, పాపయ్య, గడ్డం సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన దళిత సూర్యుడు

**కొండ మల్లేపల్లి, నవంబర్ 18,(ప్రజాజ్యోతి):** మల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పంది రుద్రమ శ్రీను (శీనన్న) గారి మరణం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి సేవలందించిన శీనన్న మరణ వార్త పలువురిని





విషాదంలో ముంచింది.కోర్రో తండా మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం శీనన్న పార్వతి ఉదయాన్నే పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా దహన సంస్కారాల నిమిత్తం కుటుంబానికి 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా నిలిచిన నాయకుడిని కోల్పోవడం తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కోల్ ముంతల్పాడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్, కోర్ర తండా మాజీ లచ్చిరాం నాయక్, దేవరోని తండా మాజీ సర్పంచ్ రాకేష్ నాయక్,చిన్న అడిశర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, మాదిగ మహానాడు మండల అధ్యక్షులు ఎల్లయ్య,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అంబేద్కర్, మొయిన్ పాషా, శివ, యుగేందర్,శీనన్న సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పంది శ్రీను మృతి బాధాకరం:ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామ తాజా మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పంది శ్రీను అనా





రోగ్యం కారణంగా మృతి చెందిన సంఘటన తెలుసుకొని వారి స్వగృహానికి వచ్చి భౌతిక కాయానికి పూలమాలవేసి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, నివాళులు అర్పించి, వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీను యొక్క కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.శ్రీను మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పార్టీకి ఎన్నో సేవా కార్యక్రమాలు అందించిన వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలి

### మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్

**తుంగతుర్తి, నవంబర్ 18, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ పదే పదే చెప్పి ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చేది ఏమిటి అని ప్రశ్నించారు. బీహార్ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తెలంగాణలో ఇస్తున్నామని చెప్పి డ్రామాలాడిన అక్కడి ప్రజలు ఆ కాంగ్రెస్ పార్టీని నమ్మలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచాక వాపును చూసి బలం అనుకుంటుందని భారీ బడ్జెట్ తో అనేక ప్రలోభాలకు ఓటర్లను ప్రలోభ పెట్టి గెలవడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధ రిజర్వేషన్ల తర్వాతే ఎన్నికలు జరపాలని లేనిచో బీసీలంతా ఏకమై తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నాంపల్లి, నవంబర్,18(ప్రజా జ్యోతి):** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,



వాటిని ఎవరు ఉపయోగించవద్దని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మాదకద్రవ్యాలపై అవగాహన -నిర్మూలన" కార్యక్రమం నిర్వహించారు . విద్యార్థులు మంచి అలవాట్లతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై కె.లింగారెడ్డి మాట్లాడుతూ "నిషా విముక్తి తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతోందన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించినా,సరఫరా చేసినా తమకు తెలియజేయాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఎవరూ వినియోగించవద్దన్నారు. విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల నిరోధం గురించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె. మల్లికార్జున్ రావు, కళాశాల విద్యార్థులు, కౌన్సిలర్ ఈ.రజినీకాంత్ అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్ ముత్యాలు, శిరీష, సైదయ్య, బ్రహ్మాచారి, లోకేష్, మధుసూదన్, సృజన్ కుమార్, రజియాబేగం, నర్సింహ, శివకుమార్, జానీ తదితరులు పాల్గొన్నారు..

# రాజేష్ మృతి పట్ల పలు అనుమానాలు ఉన్నాయని కోదాడ డీఎస్పి కి ఫిర్యాదు

### తన కుటుంబాన్ని ఆదుకోవాలంటూ మృతుడు తల్లి ఆవేదన

**కోదాడ టౌన్, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి):** యాంకర్ : సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ అనే యువకుడు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్





నందు ఆదివారం మృతి చెందడంతో రాజేష్ మృతి పట్ల పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు మరియు కుల పెద్దల ఆధ్వర్యంలో ఇంటి నుంచి కోదాడ డీఎస్పీ కార్యాలయంకు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ నగదు విషయంలో తన కుమారుడిని ఈ నెల నాలుగో తారీఖునా చిలుకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఎనిమిదవ తారీకున కేస్ చేసి హుజూర్నగర్ జైలుకు పంపించారని అనంతరం వైద్యం కోసం హుజూర్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి మరియు గాంధీ హాస్పిటల్ కి తరలించి తన కుమారుడిని ఆదివారం శవంగా అప్పగించారని మృతుడు తల్లి ఆవేధన వ్యక్తం చేశారు. తన కుమారుడి రాజేష్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే తన కుటుంబాన్ని పోషించే తన పెద్ద కొడుకు లేకపోవడంతో తన కుటుంబం రోడ్డున పడిపోయిందని ఈ క్రమంలో తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోదాడ డీఎస్పీని మరియు కోదాడ ఆర్డీవోని కోరగా... కోదాడ ఆర్డిఓ మాట్లాడుతూ.. రాజేష్ మృతి చాలా బాధాకరం అని రాజేష్ కుటుంబానికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, కోదాడ మున్సిపాలిటీలో ఒక ఉద్యోగం వచ్చేలాగా అలాగే, కొంత ఆర్థిక సాయం చేసేవిధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు 50 వేల రూపాయలను రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకులు అరెస్ట్

### 1.2 కిలోల గంజాయి,పల్సర్ బైక్, 4 సెల్ ఫోన్లు స్వాధీనం

**హాలియా,నవంబర్18(ప్రజా జ్యోతి)** గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను హాలియా పోలీసులు పట్టుకున్నట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు.మంగళవారం హాలియా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు.నల్లగొండ జిల్లా జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గంజాయి పై ఉక్కు పాదం మోపేందుకు గంజాయి విక్రయిస్తున్న వారిపై నిఘా పెట్టినట్లు చెప్పారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని అల్వాల ఎక్స్ రోడ్ సమీపంలో గంజాయి సరఫరా చేసుకుంటున్నా నలుగురు యువకులను హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఎస్ ఐ.సాయి ప్రశాంత్ లు పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులు పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని మాచర్ల పట్టణానికి చెందిన చల్లా చిన్న ఆంజనేయులు,హాలియా పట్టణానికి చెందిన మహమ్మద్ రియాజ్ బాబా,సల్లా అజయ్, హజారుగూడెం కి చెందిన షేక్.జీషాన్ హుస్సేన్ లు గంజాయి అమ్ముతున్నట్లు చెప్పారు.వీరిని పట్టుకోగా వారి నుంచి 1.2 కిలోల గంజాయి పట్టుకున్నట్లు దాని విలువ 30 వేల రూపాయలు ఉన్నట్లు చెప్పారు.అలాగే వారి నుంచి పల్సర్ బైక్,4 సెల్ ఫోన్లు, రూ.2000 లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.గంజాయి సరఫరాకు సంబంధించిన చల్ల పెద్ద ఆంజనేయులు మాచర్ల ఆంధ్రప్రదేశ్



రాష్ట్రం,అమరవరపు జేమ్స్ హాలియా ( అలీ నగర్),కేశ మల్ల అంజి హాలియా పట్టణం ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన నలుగురు నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు చెప్పారు.ఈ ఆపరేషన్ లో కీలకంగా వ్యవహరించిన హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లను ప్రత్యేకంగా అభినందించినట్లు డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు.

# ఆపదలో ఉన్న పేదలకు అండగా సీఎం సహాయనిధి

### నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

**నిడమనూరు,నవంబర్ 18(ప్రజాజ్యోతి):** కార్యాలయంలో లబ్ధిదారులకు సమావేశం ఏర్పాటు చేసి 35 మంది శేఖర్, జవాజి నాగమ్మ లకు, పలువురికి చెక్కులు



ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన వరమని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఆయన మంగళవారం నిడమనూరు మండల పరిధిలోని 35మంది లబ్ధిదారుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో సహాయనిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కుందురు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ లబ్ధిదారులకు రూ.14,01,500లు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అంకతి సత్యం మాట్లాడుతు ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడం ప్రభుత్వ ధర్మం సీఎం సహాయనిధి పేదలకు పెద్ద బలమవుతుంది.ఎవరి ఇబ్బంది అయినా ప్రభుత్వం పక్కనే ఉ ందన్న నమ్మకాన్ని సిఎం సహాయ నిధి సహాయ పడుతుందని అన్నారు.అనంతరం నల్లగంతుల నాగమ్మ, వేంపటి కోటయ్య, గోడ్డేటి అందజేశారు.అనంతరం లబ్ధిదారులకు నల్లగంతుల నాగమ్మ, వేంపటి కోటయ్య, గోడ్డేటి శేఖర్, జవాజి నాగమ్మ, చెక్కులను అందజేశారు .ఈ కార్యక్రమంలో మహమ్మద్ జానీ పాషా, శిరిశాల యాదగిరి, చర్క శ్రీను,కోట్ల సైదయ్య, మెరుగుశ్రీను, కంచి పాపయ్య,మేరెడ్డి వెంకట రమణ, నల్లగంతుల నాగమ్మ, వేంపటి కోటయ్య, గోడ్డేటి శేఖర్, జవాజి నాగమ్మ, తదితరులు ,పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో పత్తి పంట దగ్ధం

**గుండాల నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** గుండాల మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన రైతు బోయిని అంజయ్య





ఇంట్లో నిల్వ చేసిన పత్తి దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అంజయ్య పొలంలో పండించిన దాదాపు 35 క్వింటాళ్ల పత్తి పంటను ఇంట్లోని ఓ గదిలో భద్రపరిచారు. సోమవారం సాయంత్రం సమయంలో పత్తి నిల్వ చేసిన గదిలో నుంచి పొగలు వచ్చాయి.గమనించిన అంజయ్య కుటుంబసభ్యులు ఇరుగుపొరుగువారికి సమాచారమిచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి నీళు చల్లి పంటకు అంటుకున్న మంటలను ఆర్పివేశారు.అయితే షార్ట్ సర్క్యూట్ వల్ల పత్తిపంట దగ్ధమైందని, తనకు న్యాయం చేయాలని బాధిత రైతు అంజయ్య ప్రభుత్వాన్ని కోరాడు.

## జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు ఎంపిక

**చిట్యాల నవంబర్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** హైదరాబాద్ లోని అయ్యప్ప సొసైటీ మాదాపూర్ సి.జి.ర్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నవంబర్ 16 ఆదివారం రోజున రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు




నిర్వహించారు. పోటీలలో చిట్యాల మున్సిపాలిటీ పరిధి ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో కు చెందిన రాధారపు భవ్య శ్రీ, స్టాండ్ బై లో పోకల ప్రీతి జెస్సి, రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 5 నుంచి 7 వరకు మహారాష్ట్ర లోని బాద్లాపూర్ లో జరిగే 35 వ జూనియర్ జాతీయస్థాయి త్రో బాల్ పోటీల లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల సామాజిక స్ఫూర్తిని కలిగిస్తాయని, ఆటల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, సమాజంపై అవగాహన కలుగుతుందని అన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు భవిష్యత్తులో క్రీడా విభాగంలో ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహశీల్దార్ హరికృష్ణ

**గుండాల నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** గుండాల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ ఎస్. హరికృష్ణ సందర్శించి పరిశీలించారు. రైతులు కోత చేసి తీసుకొచ్చిన ధాన్యాన్ని తూకం వేస్తూ, సంచుల్లో నింపుతున్న విధానాన్ని ఆక్షణికంగా గమనించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా అధికారులతో చర్చించారు. ఈ సందర్శన సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ: ప్రతి రైతు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించాలని సూచించారు. దళారీలకు అమ్మి రైతు నష్టపోకూడదని హెచ్చరించారు. "ప్రతి గింజను కొనుగోలు చేసి, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుంది" అని హామీ ఇచ్చారు. ఏ గ్రామం నుంచి ఎన్ని లారీలు పంపించబడినాయి, తూకం విధానం ఎలా జరుగుతోంది అన్న వివరాలను ప్రత్యక్షంగా రైతుల దగ్గర తెలుసుకున్నారు.ధాన్యం ధర వివరాలు సన్నధాన్యం %ూ% గ్రేడ్ ధర: 2,389 అదనంగా 500 బోనస్ పొందే అవకాశం ఉన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు బోరం వెంకటరెడ్డి,ఆసరళ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేదల కోసం ఉచిత వైద్య శిబిరం

- మెడిసిటీ హాస్పిటల్ వైద్యులతో పరీక్షలు
- లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు రామాయణపేట వారి సౌజన్యంతో
- మీ ఆరోగ్యానికి మా సేవలు: వైద్యాధికారులు





భిక్కనూరు నవంబర్ 18 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో వైద్య అధికారి ఉషా, మేఘన, దీప్తిలు పాల్గొని వైద్య సేవలను అందించారు.వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం మరియు కంటి పరీక్షలతో పాటు, చెవి,ముక్కు, గొంతు, వరిబీజం, కణతులు, థైరాయిడ్,గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల మొదలగు సమస్యలు ఉన్న రోగులను పరీక్షించి, మందుల పంపిణీ చేయడం జరిగింది . ఈ వైద్య శిబిరంలో 139 మంది కి మధుమేహ,రక్తపోటు పరీక్షలు చేయడం జరిగింది. 35 మందికి ఆపరేషన్ అవసరం ఉండడంతో మెడిసిటీ హాస్పిటల్లో ఆరోగ్య పరీక్షలు చేసి ఆపరేషన్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దామోదర్,బిజెపి గ్రామ అధ్యక్షులు నరేందర్, మండల కార్యదర్శి అత్వెల్లి తిరుమలేష్,హరిరామ్, మోతే ప్రమీల, వడ్డే నగేష్,సుజిత్ కుమార్ తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ మరియు వైద్య సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.

# డిఫాల్టర్ రైస్ మిల్లర్లకు ధాన్యం అందజేతపై ఆరోపణలు

- బాన్సువాడ డివిజన్‌లో కలకలం



బాన్సువాడ ఆర్ సి నవంబర్ 18(ప్రజా జ్యోతి) బాన్సువాడ డివిజన్ పరిధిలో డిఫాల్టర్‌గా నిలిచిన రైస్ మిల్లర్లకు అధికారుల సహకారం అందుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వానికి అందజేయాల్సిన సీఎంఆర్ (సెంట్రల్ మిల్లింగ్ రైస్) సరఫరా చేయకుండా ఉన్న మిల్లర్లపై కలెక్టర్ ఇప్పటికే కఠిన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కొన్ని మిల్లులు యథావిధిగా కార్యకలాపాలు కొనసాగించటం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సీఎంఆర్ బియ్యం సకాలంలో అందించని రైస్ మిల్లులకు ధాన్యం పంపకూడదని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, డిటి %-% ఎన్‌ఫోర్స్మెంట్ సిబ్బంది నుంచి మిల్లర్లకు పరోక్ష సహకారం లభిస్తోందని రైతులు, కొంతమంది మిల్ యజమానులే ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా "ఆడిందే ఆట %-% పాడిందే పాట" అన్నట్లుగా రైస్ మిల్లర్ల కార్యకలాపాలు అంతరాయం లేకుండా సాగుతున్నాయని స్థానిక వర్గాలు విమర్శిస్తున్నాయి. ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై లోతుగా విచారణ చేపట్టితే, డిఫాల్టర్‌గా ఉన్న కొన్ని రైస్ మిల్లులు మూతపడే అవకాశముందని కొందరు మిల్ యజమానులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో సీఎంఆర్ సమర్పించిన మిల్లులను, ఇవ్వని మిల్లులను ఒకే తరహాలో చూడటం న్యాయం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడం వల్ల రైతులకు, పౌర సరఫరా వ్యవస్థకు ఇబ్బందులు వాటిల్లుతుండగా, డిఫాల్ట్ మిల్లులకు మద్దతు ఇచ్చే విధానంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారం మొత్తం మీద పారదర్శక విచారణ అవసరమని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



సదాశివనగర్ నవంబర్ 18 (ప్రజాజ్యోతి)సదాశివనగర్ మండలం కుప్రియాల్ వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలైనట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. మండలంలోని భూ%శీ%పల్లి గ్రామానికి చెందిన కమ్మరి నవీన్, కమ్మరి సౌందర్య ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొనడంతో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పెట్రోలింగ్ కారులో గాయపడిన వారిని ఎక్కించుకొని ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

- 46 వ సారి రక్తదానం చేసిన సామల సంతోష్ రెడ్డి
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు





కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 18. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కెబిసి రక్తనిధి కేంద్రంలో సదాశివనగర్ మండలం మండలం ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సామల సంతోష్ రెడ్డి వారి కుమారుడు సామల కియాన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 46 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత సామల సంతోష్ రెడ్డి గతంలో ఎన్నో సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికోసం సకాలంలో రక్తాన్ని అందజేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహం అధ్యక్షుడు జమీల్ హైమద్,నిర్వాహకులు జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులే దేశానికి

# వెన్నుముక నేటిబాలలే రేపటి పౌరులు

- మత్తు పానియాలకు దూరంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 18. (ప్రజాజ్యోతి) జిల్లా కేంద్రంలోని కళాభారతి స్టేడియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ"విద్యార్థులే దేశానికి వెన్నుముక%౫% నేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధికి పునాది, ప్రతి విద్యార్థి మత్తు పానియాలు, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తిగత జీవితంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతుందని, కుటుంబం, సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్‌సి నాగ రాణి, ఏఎస్పి చైతన్య రెడ్డి, బి డబ్ల్యు ఓ ప్రమీల, సంబంధిత జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోర్తాడ్‌లో పశువుల షెడ్ భూమి పూజ



మోర్తాడ్ నవంబర్ 18(ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండల కేంద్రంలోని పశువుల షెడ్డు నిర్మాణానికి మోర్తాడ్ ఎంపీడీఓ తిరుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల రాములు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. నిరుపేద ప్రజలకు అనేక పథకాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శకుంతల ఏఎంసి డైరెక్టర్ మహిపాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైశ్రీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆనంద్ గడ్డం అనిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లడ్డు గంగాధర్ అర్గుల్ రమేష్ జైడి చిన్న గంగారం కొమీరే శ్రీధర్ నరేష్ మామిడి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 150కు పైగా

# మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తున్న జిల్లా పోలీసులు

- ఈ సంవత్సరం రూ. 2 కోట్ల 75 లక్షల విలువైన 1722 ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అందజేత
- స్పెషల్ డ్రైవ్ ద్వారా 143 (మొత్తం విలువ సుమారు 23 లక్షలు) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 18. (ప్రజాజ్యోతి) సెల్ ఫోన్ పోయినా,చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదు సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చు అని జిల్లా పోలీస్ అధికారి యం.రాజేష్ చంద్ర, తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరమైనదని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్లు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు కేవలం పరికరాన్ని మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఆర్థిక భద్రతను కూడా కోల్పోతున్నారు అని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని, అలాగే సిమ్ కార్డ్ ను బ్లాక్ చేసి అదే నంబరుతో కొత్త సిమ్ తీసుకోవాలని సూచించారు. అనంతరం సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్పీ వివరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఆరు మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయబడింది. ఈ సంవత్సరం తొమ్మిధవ దఫాగా గత 15 రోజుల్లో ఈ బృందం 143 మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 1,722 మొబైల్ ఫోన్లు, సుమారు 2.75 కోట్ల విలువగలవి, బాధితులకు అందజేశాం అని ఎస్పీ అన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 4,169 మొబైల్ ఫోన్లు (6.67 కోట్ల విలువగలవి) రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 143 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు



మోర్తాడ్ నవంబర్ 18(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మలన పై మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ ఎక్సైజ్ సీఐ గుండప్ప కౌన్సిలర్ రాజశేఖర్లు మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల జరిగే అనర్దాల గురించి అలాగే వాటికీ అడిక్ట్ అవడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ కుఅలవాటు పడితే మీతో పాటు మీ కుటుంబ పరువు పోవడంతో పాటు ఆర్థికంగా కూడా నష్టం జరిగే అవకాశం ఉంటుందని సూచించారు. అలాగే ఎవరైనా మీకు డ్రగ్స్ అలవాటు చేయడానికి ప్రయత్నం చేసిన అలాంటి వారు కనపడిన 100 నంబర్కు అయిన లేదా1908కు ఫోన్ చేయాలనీతెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ ఎక్సైజ్ ఎస్సై మానస కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కాకా పట్టిన రాజకీయం ఎక్కడా..?

- ప్రతిసారి ఎన్నికల వాయిదా వేయడమే కారణమా..!
- ఆశవాహుల్లో నిరుత్సాహం ఆందోళన..!
- తలలు పట్టుకుంటున్న ఆశవాహులు..
- 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు కొరకే అనే సాకుతోనే
- ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల నిర్వహించాలని పట్టు..

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్.18 ఇందల్వాయి మండల ప్రజలంతా రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం స్థానిక సంస్థలు నోటిఫికేషన్ వస్తుందనే ఆత్రుతతో రాజకీయం వేడితో పాటు కాక పట్టించింది. ప్రతిసారి స్థానిక సంస్థల ఎన్నికలను 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల తీర్పు కొరకు హైకోర్టు,సుప్రీంకోర్టు,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వాయిదాలు వేయడంతో ఆశవాహులు నిరుత్సాహణ నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కారణంగా ఈ తాతంగం జరిగింది. జరుగుతూనే ఉంది. ప్రత్యక్ష పార్టీలు సైతం సాంక సంస్థలను నిర్వహించకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్న విషయం విదితమే. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఏడవ తారీఖున క్యాబినెట్ మీటింగ్ లో స్థానిక సంస్థల పట్ల చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే.కానీ మళ్లి ఎలక్షన్ నోటిఫికేషన్ కోడు సాకుతో ఈ నెల 12వ తారీఖున క్యాబినెట్ సమావేశం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వ హించడం జరుగుతుందని క్యాబినెట్ విషయంలో స్థానిక సంస్థల అంశాన్ని తెలుపు తామనడం గమనార్హం. దీనిపట్ల పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న ఆశావాహులలో రాజకీయ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొనసాగితే ముందు ఇచ్చిన రిజర్వేషన్లు తారుమారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి భారీ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. రానున్న స్థానిక సంస్థలలో రాజకీయ పరిణామాలు ఏ విధంగా జరగబోతుందో వేచి చూడాల్సిందే.?

# పత్తి రైతులను వంచిస్తున్న కేంద్ర ప్రభుత్వం



సదాశివనగర్ నవంబర్ 18 (ప్రజాజ్యోతి) ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని మళ్లీ రైతన్నలు మధ్య దళారీలను ఆశ్రయించవలసిన దుస్థితి ఏర్పడిందని సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయగౌడ్ ఆరోపించారు. సదాశివనగర్ మండలం కుప్రియాల్, మర్కల్ గ్రామాల్లో పత్తి చేను పరిశీలించారు. పత్తి పంటకు మద్దతు ధర లభించడానికి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం ఎకరానికి ఏడు కింటల్లా పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన పెట్టడం రైతులను వంచించడం కాదా అని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా తేమ శాతం ఈ యాప్ ను ఏర్పాటు చేసి తేమ శాతం చూసుకోవాలని సూచించడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులు ఏడాదికి ఒక్క పంట మాత్రమే పత్తిని సాగు చేస్తారని ఎకరానికి 12 నుంచి 15క్వింటాల పత్తి పండిస్తారని వారు పేర్కొన్నారు. ఆ విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. రైతులను మోసం చేసి వ్యవసాయాన్ని కార్పొరేటర్ అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి పండించిన పంటను మొత్తం గిట్టుబాటు ధర కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా యంత్రాంగం ద్వారానే తేమశాతాన్ని పరిశీలించాలని వారు పేర్కొన్నారు. గతంలో 18 నుంచి 12 శాతం వరకు తీమశాతాన్ని చూసే కేంద్రం నేడు 10 శాతం ఉండాలని నిబంధన విధించడం రైతులకు ఏ విధంగా మేలు చేస్తుందో తెలుపాలన్నారు. నిరక్షరాష్యులైన రైతులు యాప్ ద్వారా తీమశాతాన్ని ఎలా చూస్తారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పాత పద్ధతిలో పత్తి కొనుగోలు చేయాలని లేదా రైతుల ఉసురు తలుగుతుందని అన్నారు. కేంద్రం కుట్రపూరితంగా నల్ల చట్టాలను వ్యతిరేకించిన రైతాంగాన్ని వంచించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని అనుమానం వ్యక్తం చేశారు. వీరి వెంట రైతులు జగన్ రెడ్డి, చాకలి లింగం తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి

# 5000 రూపాయలు ఆర్థిక సహాయం



మోర్తాడ్ నవంబర్ 18(ప్రజా జ్యోతి) ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన గొడ్డల్ల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. వారిది పేద కుటుంబం కావటంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తెలుపగా వెంటనే స్పందించి 5000 ఆర్థిక సహాయం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం అందజేశారు.

# యువకుడు దారుణ హత్య

- అక్రమ సంబంధమే కారణమా..? యువకుని ఒంటిపై 11 కత్తిపోట్లు
- ఘటన స్థలాన్ని సందర్శించిన డిఎస్పి




నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయరావు చెరువు సమీపంలోని చెట్ల పొదల్లో మంగళవారం యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. విషయం తెలుసుకున్న తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, స్థానిక సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించారు. హత్యకు కారణం వివాహేతర సంబంధమేనని ప్రాథమికంగా తేల్చారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఉత్తరప్రదేశ్ కు చెందిన షారుక్ అన్సారి (24) దోమదుగులో ప్లంబర్ పనిచేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన సల్మా బేగంతో పరిచయం ఏర్పడి ప్రేమకు దారితీసింది. దీంతో ఇరువురు ఆరేళ్ల క్రితం వివాహం చేసుకొని నర్సాపూర్ పట్టణంలో నివాసముంటున్నారు. ప్రస్తుతం షారుక్ అన్సారి పట్టణంలోని కారు వాషింగ్ సెంటర్లో పనులు చేస్తూ జీవనం సాధిస్తున్నాడు. ఈ క్రమంలో నర్సాపూర్ కు చెందిన అప్స బేగంతో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. దీంతో అప్స బేగం భర్త షబ్బీర్ కు విషయం తెలియడంతో పట్టణంలోని రాయరావు చెరువు వద్దకు రాత్రి 9 గంటల సమయానికి షారుక్ అన్సారిని పన్నాగం ప్రకారం మాట్లాడేది ఉందనీ పిలిపించారు. పన్నాగం ప్రకారం షబ్బీర్ అతనితో మరో ముగ్గురు రేష్మ, పాషా, అంబదాస్ కలిసి కత్తితో పొడిచి హత్య చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల సంతానం. భార్య ఫిర్యాదులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలు వెల్లడించారు.

# ఘనంగా ప్రథమ హనుమాన్ ఆలయ వార్షికోత్సవం





కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 18 మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద శ్రీ హనుమాన్ ఆలయ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు గ్రామ పురోహితులు రాజేశ్వర శర్మ, సుమన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం, పంచామృతాభిషేకం చందన అలంకరణ, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవానికినర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ,మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, రాజకీయ ప్రముఖులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవానికి విచ్చేసిన అతిధులకు గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పండరీగం గౌడ్, నాయిబ్రహ్మ మెదక్ జిల్లా అధ్యక్షుడు స్వామి నాయి, రాయగిరి గౌడ్, వీరేశం అప్ప,జీవన్ గౌడ్, నర్సింలు గౌడ్, ప్రదీప్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్,రాజు, రాము ,లక్ష్మణ్ , శంకర్, సత్యనారాయణ రెడ్డి, కిష్టయ్య , మర్రి శ్రీనివాస్, సంతోష్ గౌడ్, గోవిందుపల్లి రాజు, రాజు గౌడ్, గ్రామ పెద్దలు మహిళా భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీయాలి



జహీరాబాద్, నవంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ ) జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్లో మాణిక్ ప్రభు హై స్కూల్లో నిర్వహించడం జరిగింది. విద్యార్థు లకు సైన్స్ పై మరింత అవగాహన పెంచడానికి మూఢ నమ్మకాలను ఎదిరించి విద్యార్థులను చైతన్యవంతులు చేస్తుంది. చెకుముకి టాలెంట్ టెస్ట్ శాస్త్రీయ ఆలోచన దృక్పథం పెంపొందించడానికి కృషి అలాగే మూఢ నమ్మ కాలు చాందస భావాలను అరికట్టేందుకు ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎన్నో అవసరం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటయ్య విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగలక్ష్మి అరుణ శివశంకర్ మందాకిని నర్సింలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంజీరాలో యువకుడి మృతదేహం లభ్యం




కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 18 పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే దారిలో హెలిపాడ్ సమీపంలో ఆదివారం సాయంత్రం మంజీరా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహాన్ని మంగళవారం ఎన్డీఆర్ ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు గుర్తించారు. హైదరాబాద్లోని కూకట్పల్లి ప్రాంతంలో నివసిస్తూ తాపీ మేస్త్రీగా పనిచేసే కోటేశ్వరరావు తన స్నేహితులతో కలిసి ఆదివారం ఏడుపాయలకు వచ్చాడు. మంజీరా నదిలో స్నానానికి వెళ్లి నీటి ప్రవాహంలో కోటేశ్వరరావు కొట్టుకుపోవడంతో అప్పటినుండి పోలీసులు జాలర్లు గాలించినప్పటికీ కోటేశ్వరరావు జాడ దొరకలేదు. కానీ మంగళవారం మంజీరా నీటి ప్రవాహం తగ్గడంతో బండ రాళ్ల మధ్యలో మృతదేహం లభించింది. మృతుని భార్య రోహిణి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ మెదక్ రూరల్ సీఐ జార్జ్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# కొండపాకలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

కొండపాక నవంబర్. 18( ప్రజా జ్యోతి ):- కొండపాక గ్రామానికి చెందిన గడీల బాలవ్వ ఇందిరమ్మ ఇల్లును పూర్తి చేసుకోవడంతో, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఆర్వో, మండల ఏఈ, గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పట్టా పరుశురాములు తదితరులు ఇంటిని సందర్శించారు. అధికారులు అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ని పరిశీలించారు. రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వేగంగా మంజూరు చేసి నిర్మాణంలో పర్యవేక్షణ చేస్తోందని పలువురు తెలిపారు. మండలంలో అనేక ఇండ్లు పూర్తి చేసుకొని ఎన్నో కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, ఎంపీటీసీ లఖోరం మాజీఅధ్యక్షుడు సాయిబాబా, మాజీఎంపీటీసీ అంజయ్య, మాజీ ఎంపీపీ కనకరాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు

సహకార సంఘం రైతులకు ఆర్థిక బలం
- దిన దినాభివృద్ధి చెందుతున్న సొసైటీ
- ఆయిల్ ఫామ్ సాగు లాభాలు భాగు
- సొసైటీ ఆదాయంతో రైతులకు మేలుకూర్చే ప్రణాళికలు
- రైతులు ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





కౌడిపల్లి నవంబర్ 18 (ప్రజాజ్యోతి) రైతుల ఆర్థిక అభ్యున్నతికి సహకార సంఘాలు దోహద పడతాయని సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సూచించారు.మంగళవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటు వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహమ్మద్ నగర్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... సహకార సంఘాల వార్షికోత్సవం సాంప్రదాయమని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని వ్యవసాయ అవసరాలకు వివిధ రకాలుగా సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు .సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా దళారీల భారీ నుండి రైతులను కాపాడమే గాక సంఘం బలోపేతం అవుతుందని అన్నారు. దాన్యం కొనుగోలు ద్వారా వచ్చే కమిషన్లతో సంఘం అభివృద్ధికి వినియోగిస్తారని అన్నారు. మహమ్మద్ నగర్ సహకార సంఘం దిన దినాభివృద్ధి చెందుతూ లాభాల బాటలో నడుస్తుందన్నారు .అలాగే రైతులు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాలని అన్నారు ఆయిల్ ఫామ్ ఒకసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు వస్తుందని ఎలాంటి జంతువుల బెడద లేకుండా తక్కువ నీటితో పంట సాగు చేసుకోవచ్చున్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంటలు సాగు చేసుకోవచ్చునని మూడు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఆదాయం వస్తూనే ఉంటుందని అన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలన్నారు .సహకార సంగం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ఫిక్స్ డిపాజిట్లు చేస్తున్నామని ఆసక్తిగల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సంఘం కోటి 50 లక్షల పైగా లాభాల బాటలో నడుస్తుందన్నారు. ప్రస్తుతం సంఘం ద్వారా అసైడ్ భూములకు క్రాఫ్ లోన్లు అందిస్తున్నామన్నారు.లాభాల ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా సంఘం సభ్యుల సూచన మేరకు ఇతర కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పై రైతులకు సి ఎఫ్ ,ఎల్ కౌన్సిలర్ దుర్గేష్ , ఆసిఫ్ అవగాహన కల్పించారు. రైతులు సైబర్ నేరాల బారిన పడద్దని ఫోను కు వచ్చే ఎలాంటి బ్యాంకు ఓటీపీలు, లింకులు ఓపెన్ చేయొద్దని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం జిల్లా అధికారి రాజ్ కిరణ్ ఆయిల్ ఫామ్ డిప్యూటీ మేనేజర్ అశోక్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, సొసైటీ సీఈవో దుర్గా గౌడ్, సిబ్బంది సుధాకర్ ,విష్ణు ,అనిల్ , రైతులు దుర్గారెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సారా రామా గౌడ్, శ్రీనివాసరావు, ఎల్లం, పోల నవీన్, బోయిని వీరయ్య ,వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు అధికారులు సిబ్బంది.

# రైతన్నకు మేలు చేసేవి సహకార సంఘాలు

- నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మా రెడ్డి - 10 కోట్లకు అభివృద్ధికీ రంగంపేట సొసైటీ - చైర్మన్ రమేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే




కొల్చారం (ప్రజాజ్యోతి ) నవంబర్ 18 : ఆయిల్ పామ్ సాగుతో రైతులకు మూడు దశాబ్దాల వరకు స్థిరమైన ఆదాయం వస్తుందనీ నర్సాపూర్ శాసనసభ్యులు వి సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.సహకార సంఘాల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అధ్యక్షతన రంగంపేట్ సొసైటీ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రైతుల నిద్దేశించి మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం సబ్సిడీలు, డ్రిప్ పరికరాలు, మరియు మొక్కల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మార్కెటింగ్, కోతుల బెడద వంటి సమస్యలు తక్కువగా ఉంటాయి మరియు అంతర పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చనీ పేర్కొన్నారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే, 30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం వస్తుందన్నారు.ఎకరానికి 10 నుండి 12 టన్నుల వరకు దిగుబడి సాధించవచ్చనీ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందోచ్చున్నారు. గత ఆరు సంవత్సరాల క్రితం కోటి 80 లక్షలు ఉన్న సొసైటీ నీపది కోట్లు వరకు అభివృద్ధి చేసిన సొసైటీ యంత్రాంగాన్ని ఎమ్మెల్యే అభినందించారు. 5 లక్షల నిధులతో ఎనగండ్ల పాత సొసైటీ లో ప్రహరీ నిర్మాణం చేపట్టడం శుభ పరిణామం అన్నారు. రైతుల శ్రేయస్సు కొరకు పంక్షన్ హాల్ నిర్మాణం,డ్రైన్ నిర్మాణం డ్రోన్ ఏర్పాటు కు ఎమ్మెల్యే సహకరించాలని చైర్మన్ రమేష్ కోరగా సానుకూలంగా స్పందించారు. పంట మార్పిడి తో అత్యధిక లాబాలు ఉంటాయి కనుక ఆయిల్ పామ్ సాగు చేయడానికి సొసైటీ కీ ఇచ్చిన 100 ఎకరాలు టార్గెట్ నీ పూర్తి చేయాలన్నారు.గత యాసంగి లో రావాల్సిన బోనస్ ను రైతులకు వెంటనే చెల్లించాలన్నారు. ఇటీవల అతి భారీ వర్షాలు కురిసిన కారణంగా మొలకలు రంగుమారిన ధాన్యంసైతం కొనుగోలు చేయాలన్నారు.మునిగిన పంటలు చూసి వాటిని సర్వే చేసి ఎకరాకు 25 వేలు నష్టపరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డీసీవో కరుణాకర్, జిల్లా వ్యవసాయధికారి దేవ్ కుమార్,ఆర్థికల్చర్ జిల్లా అధికారులు సంతోష్, ప్రతాప్ సింగ్, ఏ ఓ శ్వేత, సిఈఓ నవీన్, డైరెక్టర్ లు ప్రవీణ్ రెడ్డి, మల్లేశం, రాజు, మాజీ ఎంపీపీ కాశినాథ్, మండల పార్టీ అధ్యక్షులు రామాగౌడ్,యువత అధ్యక్షులు సంతోష్ రావు, చిట్యాల యాదయ్య, యూత్ ఐకాన్ రవి తేజ రెడ్డి, సాయిబాబా గౌడ్, వెంకట్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర లింగార్చన కార్యక్రమంలో
# పాల్గొన్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు




జహీరాబాద్, నవంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ ) సోమవారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని కైలాసగిరి శివాలయం క్షేత్రం నందు కార్తీక మాస చివరి సోమవారం సంధర్భంగా నిన్న రాత్రి ఆ పరమేశ్వరుడికి సహస్ర లింగార్చన కార్యక్రమం జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ సోదరుడు తట్టు విశ్వనాథ్ లు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిగా శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ సోదరుడు తట్టు విశ్వనాథ్ లు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి వీరేశం, అల్లాడి నర్సింహులు, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, రాజేందర్ రెడ్డి, చిన్న రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు అమిత్ కుమార్, భీమ్ రావ్ రాథోడ్, ప్రసాద్, శ్రీశైలం, గణేష్ స్వామి, నందు స్వామి, మల్లు శివ, నాగేష్, నరేష్, మల్లేష్ నర్సింహా రెడ్డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమోగిన శ్రీ లక్ష్మీనరసింహ నామస్మరణ

- గిరి ప్రదర్శనలో పాల్గొన్న రంగంపేట పీఠాధిపతులు మాధవ నంద సరస్వతి



వర్గల్ ప్రజా జ్యోతి నవంబర్ 18 కార్తీకమాసం త్రయోదశి మంగళవారం పురస్కరించుకొని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద వద్ద రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవనంద సరస్వతి గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు గిరి ప్రదక్షణ కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ నామస్మరణతో ఆ ప్రాంతం మొత్తం మారుమోగింది అనంతరం రంగంపేట పీఠాధిపతులు మాట్లాడుతూ తన అనుగ్రహ భాషలో నారసింహ స్మరణతో లోక శాంతి కుటుంబ శాంతి మనశ్శాంతి అన్నియు లభిస్తాయని ప్రతినెల గిరిప్రదక్షిణ సమస్త దోషాలు పోతాయని అన్నారు సాయంత్రం భక్తుల చేత ఆకాశదీపం మరియు జ్వాలతోరణం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే శివతాండవం కార్యక్రమం భక్తులను ఎంతగానో అలరించిందన్నారు ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి దేవస్థానం చైర్మన్ రవీందర్ గుప్తా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ధర్మకర్తలు చందా నాగరాజు గాలి కిష్టయ్య కర్రె పద్మ వెంకటేష్ కొత్తపల్లి శ్రీనివాస్ తిరుమల రావు సురేందర్ రెడ్డి ఉప శ్రీ రాజశేఖర్ శర్మ విజయ రామారావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంపు హౌస్‌కు భూమి పరిశీలన

కొండపాక.నవంబర్18(ప్రజాజ్యోతి):- హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ప్రాజెక్ట్‌లో భాగంగా మల్లన్నసాగర్ నుండి హైదరాబాద్‌కు తాగునీరు అందించేందుకు చేపడుతున్న పనుల క్షేత్రస్థాయి పురోగతిని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం పరిశీలించారు.కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం గ్రామ శివారులో సేకరించిన 50 ఎకరాల భూభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. మల్లన్నసాగర్ వాటర్ పంపు హౌస్‌కు సమీపంలో భూమిని సేకరించినట్లు రెవెన్యూ అధికారులు వివరించారు. భూమిని చదును చేసి హద్దులు పాతే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.ఇంజనీరింగ్ అధికారులు భూభాగాన్ని సమగ్రంగా పరిశీలించి, ప్రాజెక్ట్ పనులకు అవసరమైన మ్యాపింగ్ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్‌తో పాటు ఆర్డీవో చంద్రకళ, తహసిల్దార్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం



వర్గల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 18: మండల కేంద్రంలో శంభుగిరి కొండ గృహల్లో స్వయంభుగా వెలసిన శ్రీ అన్నపూర్ణ సమేత స్వయంభు శంభు లింగేశ్వరాలయంలో కార్తీక మాస శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకులు వీరభద్రయ్య స్వామి ఆధ్వర్యంలో ఉదయాన్నే మహన్యాస పూర్వక రుద్రాభిషేకం భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ప్రస్థాయనం విజయోత్సవ పూజ కళ్యాణ మహోత్సవం అనంతరం అగ్నిగుండ ప్రవేశం జరిగాయి. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాలను అందజేశారు.




# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తోడ్పాటు అందించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 18(ప్రజాజ్యోతి) :** మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మత్తుపదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం అనంత గిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ (బాలుర) పాఠశాల మరియు కళాశాల నందు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన (నషా ముక్త్ భారత్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించరాదని, పిల్లలు పెద్దలు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని, ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాలు వాడటం వలన గుండె జబ్బులు అన్ని అవయవాలు పాడవటానికి కారణమవుతాయని, ప్రపంచం మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా చూడాలన్న మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, తీసుకున్నట్టు కనిపించిన సమాచారం ఇవ్వాలన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు, జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువు తోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నిషా యుక్త భారతాకార్యక్రమముపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, రాష్ట్రయువత డ్రగ్స్ రహిత రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎవరైనా ఏమైనా పదార్థాలు ఇచ్చినచో తీసుకోకూడదని, ఈ విషయాన్ని వారి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు మరియు ప్రధాన ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తు యువత పైనే



ఆధారపడి ఉందని, యువత చెడు అలవాట్లకు గురి కాకూడదని బానిస కావద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కహిత జీవన శైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడ కుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుయ చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణా ప్రభుత్వ సంకల్పం లో భాగస్వామిని అవుతానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

- రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ
- రైతుల పక్షాన, రైతుల సమస్యల పట్ల పోరాడేది బీఆర్ఎస్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్







**పరిగి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :** అకాల వర్షాల కారణంగా వాతావరణం కారణంగా ఇప్పటికే దిగుబడి రాక అతలాకుతలమవుతున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునే ఆలోచనలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పత్తి రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షతకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మంగళవారం పూడూరు మండలం లోని కాటన్ మిల్ దగ్గర మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ రైతులను కలిసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన పత్తిని అన్ని మార్కెట్లో తేమ శాతంలో సంబంధం లేకుండా, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులను అన్ని రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని అన్నారు. అదేవిధంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో అత్యధికంగా పరిగి నియోజకవర్గంలో పత్తి ఎక్కువ పండుతుందని అన్నారు. ఇక్కడ వున్న ఆరు మిల్లులకు కూడ ఎల్ 1 ఎల్ 2 అని నిబంధనలు పెట్టి నాలుగు మిల్లులకే పర్మిషన్ ఇచ్చారని వాటిలో పది శాతం కూడ పత్తి కొనుగోలు చేయలేదని తేమ సాకు చూయించి దానితో పాటు మిల్లులకు నిబంధన పెట్టారని అన్నారు. గతంలో ఒక్కొక్క మిల్లు ఐదు వేల టన్నుల వరకు పత్తి కొనుగోలు చేసిందని అన్నారు. ఇప్పుడు కొత్త నిబంధనతో 2700 టన్నుల కంటే ఎక్కువ తీసుకోవడం లేదని అన్నారు. మిల్లులకు పత్తి తెచ్చినా కొనకపోవడంతో రైతులు పరిస్థితి ఎలా అని ప్రశ్నించారు. రైతులకు కష్ట పెట్ట పెట్టడమే రాష్ట్ర కేంద్రం ప్రభుత్వాల వైఖరితో రైతులు ఐదు వేల ఆరు వేలకో అమ్ముకుంటున్నారని అన్నారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 16 మంది ఎంపీలు తెలంగాణ రైతుల కోసం ఏం చేస్తున్నారని, పత్తి రైతులు ఆవేదనను పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ ప్రభుత్వాలకు కనికరం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పరిగి, పూడూరు మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని బంధించొద్దు

- బాల్య వివాహాల నిర్ములన కోసం కళా ప్రదర్శన
- విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీమ్ బృందం





**తాండూరు నవంబర్ 18 ప్రజాజ్యోతి :** 18 ఏళ్లు కూడ నిండని ఆడపిల్లలకు వివాహాలు చేసి బాల్యాన్ని బంధించొద్దని కలబృందం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజు తాండూరు మండలం కరన్ కోట్, చెంగోల్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు భివృద్ధి సంక్షేమ శాఖ డిడబ్ల్యుఓ కృష్ణవేణి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ల ఆదేశాల మేరకు బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమని తాండూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, నరేష్‌లు సూచించారు. విద్యాభ్యాసం చేస్తున్న బాలికలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్యవివాహాల ముసుగులో వారి జీవితాన్ని అంధకారంలోకి నెట్టొద్దని పిలుపునిచ్చారు. చేయి చేయి కలుపుదాం బాల్యవివాహాలు అరికడదాం అనే నినాదంతో యం చిరంజీవి,యం రవితేజ, యం శారదా, మాధురి దేవి, రవి ప్రసాద్, వరప్రసాద్ నెత్రుత్వంలోని కళా కళాకారుల బృందంచే ఆయా గ్రామాల ప్రజలకు కళా ప్రదర్శన, పాటల ద్వారా వివరించామని చెప్పారు. 18 ఏళ్లు కూడా నిండని బాలలకు వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మొబైల్ వాడకంతో సైబర్ నేరాల బారిన పడే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల హక్కుల పరిరక్షణ విభాగం లీగల్ అధికారి నరేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఇస్మాయిల్, అశోక్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఆయా గ్రామాల ప్రజలు అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

# యాలాల.. ఫుల్ అడిషనల్ చార్జి ఎంపీడీవోగా సంపత్ కుమార్



**యాలాల్ నవంబర్ 18 ప్రజాజ్యోతి :** యాలాల మండలం ఫుల్ అడిషనల్ చార్జ్ ఎంపీడీవోగా వి.సంపత్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. మంగళవారం ఆయన యలల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. తాండూర్ మండల సూపరెంటెంట్‌గా పనిచేస్తున్న సంపత్ కుమార్‌ను యాలల మండల అడిషనల్ చార్జి ఎంపీడీవోగా నియమించారు. ఇక్కడ ఎంపీడీవోగా ఉన్న పుష్పలీలను కొన్ని కారణాల వల్ల హైదరాబాద్లోని పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్కు ప్రభుత్వం అటాచ్ చేశారు. దీంతో ఫుల్ అడిషనల్ చార్జి ఎంపీడీవో గా సంపత్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

# ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతో అవసరం



**కోడంగల్ నవంబర్ 18 ప్రజాజ్యోతి :** కోడంగల్ మండలము రుద్రారం గ్రామంలో ని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ కింద మార్షల్ ఆర్ట్స్ కరాటే నేర్పించడానికి కరాటే మాస్టార్ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించడం జరిగిందని కరాటే మాస్టర్ శ్రీనివాస్ తెలుపుతూ పీఎం శ్రీ సమగ్ర శిక్ష కింద విద్యార్థినిలకు ఆత్మ రక్షణ కోసం కరాటే విద్యను నేర్పించడం జరుగుతోందని తెలిపారు.

# తాండూరు క్రిస్టియన్ మైనార్టి చైర్మన్‌గా అంకిత్ అనురాగ్ నియామకం

- శుభాకాంక్షలు చెప్పిన క్రైస్తవ సమాజం




**తాండూరు నవంబర్ 18 ప్రజాజ్యోతి :** తాండూరు నియోజకవర్గ క్రిస్టియన్, మైనారిటీ నూతన చైర్మన్ గా అంతారం గ్రామానికి చెందిన అంకిత్ అనురాగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్రిస్టియన్ మైనార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. తాండూర్ నియోజకవ ర్గంలోని క్రిస్టియన్, మైనార్టిలు, వివిధ సంఘాలకు చెందిన పాస్టర్ల సమక్షంలో స్థానిక విలియ మూన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. క్రిస్టియన్ మైనార్టి, నూతన ఛైర్మన్ గా అంకిత్ అనురాగ్ ను అందరి అభిప్రాయంతోనే ఎన్నుకున్నామని చెప్పారు. అలాగే నూతన ట్రెజరర్ గా అశోక్ ను ఎన్నుకున్నట్లు చెప్పారు. నూతనంగా ఎన్నికైన క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ అంకిత్ అనురాగ్ తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డీఎస్ కోట్రిక జనార్ధన్ ను కలిశారు. దీంతో నూతనంగా ఎన్నికైన చైర్మన్ను శాలువాతో సన్మానించి అభినందించారు.

# మాదకద్రవ్యాలతో ప్రమాదకరం

- డ్రగ్స్ వాడకంతో జీవితం నాశనం
- తాండూరు ఇంచార్జి ఎక్సైజ్ సీఐ రాణి





**తాండూరు నవంబర్ 18 ప్రజాజ్యోతి :** మాదక ద్రవ్యాల వినియోగంతో యువత భవిష్యత్తు నాశనం అవుతుందని తాండూరు ఎక్సైజ్ శాఖ ఇంచార్జి సీఐ రాణి సూచించారు. నాశముక్తి భారత్ అభియాన్ లో భాగంగా తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మంగళవారం రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలైన మాదకద్రవ్యాల వినియోగంతో ఎంతో మంది యువత ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనేక దుష్ప్రభావాలపై తాండూరు పట్టణంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం చాప కింద నీరులా సాగుతుందని చెప్పారు. ఒక వ్యక్తిని మనసింగంగా మార్చడంలో మత్తు పదార్థాలైన మాదకద్రవ్యాలు ఎంతో దోదపడతాయని చెప్పారు. వాటి వినియోగం వలన కలిగే నష్టాల గురించి తాండూర్ ఎక్సైజ్ శాఖ ఇంచార్జ్ సీఐ రాణి విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు.నేటి యువత తల్లిదండ్రులకు తిరుగుబాటు చేసి తమ జీవితాన్ని తామే నష్టపోయే విధంగా చేస్తున్నారని గుర్తు చేశారు. యువత డ్రగ్స్, ఇతరాత్ర మత్తు పదార్థాల వినియోగంతో వారి జీవితాలను వారే నాశనం చేసుకునే ప్రభావం కనిపిస్తుందని చెప్పారు. ఎట్టి పరిస్థితులోను కూడా చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీదేవి పోచమ్మ ఆలయంలో శివ కళ్యాణం భక్తుల సందడి





**బోయిన్‌పల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :** కార్తీక మాసం పురస్కరించుకుని మంగళవారం ఓల్డ్ బోయిన్ పల్లి శ్రీ దేవి పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తుల మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం దేవస్థానంలో హోమం, శివ కళ్యాణం, రుద్రాభిషేకం వంటి వైదిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు గోపాల ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# చిన్నతోకట్ట కమ్యూనిటీ హాల్లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన జంపన ప్రతాప్




**బోయినపల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :** న్యూ బోయినపల్లి పట్టణ ఆరోగ్య సంరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం చిన్నతోకట్ట ప్రాంతంలోని ఆంధ్రాబ్యాంక్ సమీప కమ్యూనిటీ హాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన వైద్య బృందంతో కలిసి బీపీ, షుగర్, జ్వరం తదితర పరీక్షలు చేయించుకునే ప్రజలను పరామర్శించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ:కంటోన్మెంట్ పరిధిలోని పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించాలని పట్టణ ఆరోగ్య సంరక్షణ కేంద్రం అధికారులకు సూచించారు. శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నవారికి జంపన ప్రతాప్ స్వయంగా ఉచిత మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, సిబ్బంది విక్టోరియా, సుమిత్ర, ప్రియాంక, షబానా, భాగ్యలక్ష్మి, అనురాధ, జయమ్మ, నీలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేటు పాఠశాలలకు రక్షణ కల్పించాలి

- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి
- తీర్మానించిన మేడ్చల్ జిల్లా కమిటీ





**కుత్బుల్లాపూర్ నవంబర్ 18(ప్రజాజ్యోతి) :** ప్రైవేటు పాఠశాలల నిర్వహకులపై బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వారి నుంచి పాఠశాలల నిర్వాహకులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లాలో పిడిఎస్ యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తరుచుగా జరుగుతూనే ఉన్నాయని ఆందేళన వ్యక్తం చేశారు. కులసంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు అంటూ ఇలా నిత్యం ప్రతి పాఠశాల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు బడ్జెట్ పాఠశాలలు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. సేవే పరమావధిగా నిర్వహిస్తున్న పాఠశాలలను రక్షణ కరువైందని వాపోయారు. ట్రస్మా రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలల నిర్వహణ కోసం సంఘం తగిన సలహాలు సూచనలను అందిస్తుందని తెలిపారు. ఇఎస్ ఐ, పిఎఫ్, ప్రొఫెషనల్ టాక్స్ తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా అంశాలపై రాష్ట్ర కమిటి ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, సత్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, కె.ఆంజనేయులు, కె.శ్రీనివాస్‌లు, ఎస్.సోమశేఖర్, ధనలక్ష్మి, ఎస్.అశోక్‌రెడ్డి, మథ్యూ జోసఫ్, తాజొద్దీన్, స్వరూప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిహెచ్ నర్సింహులు, ఎస్.ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, జి.మన్‌మోహన్‌రావు, ఎం.సాయిగణేష్, జి.విజయ్ భాస్కర్‌రెడ్డి, టి.లిథియా, సి.శ్రీనివాస్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఈ.దశరథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులుగా సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎస్.చంద్రశేఖర్, ఆనంద్, మల్లిఖార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనాథ్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారాలి

- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పోలీసులకు పిలుపు - శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్
- శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ





**రాజేంద్రనగర్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని సమాజంలో ప్రమాదకర మత్తు పదార్థాల విష వలయం నుండి యువతీ యువకులను ప్రజలను వీటి బారి నుండి తప్పించేందుకు ప్రతి పోలీసు యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారి విధి నిర్వహణలో చాక చక్యంగా వ్యవహరించాలని శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్పోర్ట్ సిఐ బాలరాజు నేతృత్వంలో పోలీస్ స్టేషన్లో మత్తు పదార్థాల నిషేధానికి పోలీసు సిబ్బంది చేత శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ విధినిర్వహణలో మత్తు పదార్థాల వినియోగంపై చకచక్యంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని బాధ్యతగా ఉన్నతాధికారులకు చేరవేయాలి అన్నారు. డ్రగ్స్ ను నిషేధించడం నివారించడం ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు, యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీధర్, అశోక్ వర్మ, కిషన్ జీ, అర్షద్, ఉమాదేవి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మూలాలు పెకిలించివేయాలి

### నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలి
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 18( ప్రజాజ్యోతి) యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, విద్య తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతుతూ






మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కొనసాగించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసులను భాగస్వాములను చేయాలని తెలిపారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు, పోలీస్ డాగ్ సేవలను వినియోగిస్తున్నామని అన్నారు. నాఖాబంధి చేపట్టి విస్తృత తనిఖీలు చేస్తున్నామని వెల్లడించారు. మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజాభివృద్ధి

### - చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
### -అదనపు కలెక్టర్ దాసరి వేణు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 18: విద్యార్థులు చదువులో రాణించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో నాశాముక్త భారత్ ఐదు సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. 4జి, 5జి, 6జి టెక్నాలజీ పరుగులెత్తు తున్న తరుణంలో దాన్ని అందుపుచ్చుకొని మరింత ముందుకు




సాగాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో జీవితం అలవర్చుకొని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను చిత్తు చేస్తుందని డ్రగ్స్ నివారణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలన్నారు. అనంతరం విద్యార్థులు అందరితో డ్రగ్స్ నివారించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వనజ ,ఆర్డీవో గంగయ్య, ఎం ఈఓ సురేందర్ ,సిడిపిఓ కవిత, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,సూపరిండెంట్ రాజయ్య,ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బాల్య వివాహం గురించిన సమాచారం అందించి వివాహం జరగకుండా చూసిన జమ్మికుంట మండలం పాపక్కపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.అదేవిధంగా కరీంనగర్ రూరల్



మండలం దుర్శేడు గ్రామంలో బాల్య వివాహం గురించి తెలిసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ మరల వివాహం చేసేందుకు ప్రయత్నించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్య వివాహం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కోర్టు నుండి ఉత్తర్వులు జారీ అయ్యేలా చూశారు.

వీరిద్దరిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బంది, అధికారులపై ఉందని అన్నారు. కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే సిడిపిఓ, సూపర్వైజర్, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా కేసు నమోదుకు ఫిర్యాదు చేయాలని అన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం ఎవరైనా 1098 హెల్ప్ లైన్ కు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# భారతీయ సంస్కృతి, సనాతన ధర్మమే మన బలం

- వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- ఎవరేమనుకున్నా... హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా
- కుటుంబ వారసత్వ రాజకీయాలతో దేశానికి ముప్పు
- యువకులారా రాజకీయాల్లోకి రండి
- రాజకీయ సమీకరణలు మార్చండి
- దేశం ఐక్యతను విచ్చిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి దేశాలు కుట్ర చేస్తున్నాయి
- సర్దార్ పటేల్ స్ఫూర్తితో ఐక్యంగా ఉంటూ విచ్చిన్న శక్తుల ఆట కట్టిద్దాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్.
- సిరిసిల్లలో సర్దార్ 150 యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 18 (ప్రజా జ్యోతి )వేలాది మంది యువతతో కలిసి బతుకమ్మ ఘాట్ నుండి కొత్త చెరువు వరకు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు దేశ ఐక్యతకు పాటుపడదామంటూ యువతితో కలిసి ప్రతిజ్ఞ చేసిన బండి సంజయ్ భారతదేశ ఐక్యతను విచ్చిన్నం చేసేందుకు పాకిస్తాన్






వంటి ఉగ్రవాద దేశాలు కుట్ర చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితో నరేంద్రమోదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో అందరం ఐక్యంగా ఉంటూ విచ్చిన్న శక్తుల ఆట కట్టించి దేశాన్ని ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సాంప్రదాయం, సనాతన ధర్మమే భారతదేశానికి బలమని, మన మట్టిలోనే ఆ బలం ఉందని అన్నారు. కుటుంబ రాజకీయ వారసత్వ రాజకీయాలతో దేశానికి ప్రమాదమని పేర్కొన్న కేంద్ర మంత్రి యువత రాజకీయాల్లోకి రావాల్సిన వచ్చి రాజకీయ సమీకరణలను మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పాదయాత్రలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో 'సర్దార్@150 యూనిటీ మార్చ్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంఛార్జీ కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్పీ మహేశ్, అదనపు కలెక్టర్ నగేశ్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మన కుటుంబంలో విబేధాలుంటే పక్కనున్న వాళ్లు ఆ విబేధాలను తమకు అనుకూలంగా మార్చుకుని లాభం పొందాలనుకుంటారు. అట్లాగే మన దేశం ఐక్యంగా లేకపోతే... పక్కనున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద దేశాలు మనలోని విబేధాలను వాడుకుని భారత దేశ ఐక్యతను దెబ్బతీసి విధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. 2047లో భారత్ ను అన్ని విధాలా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహర్నిశలు క్రుషి చేస్తున్నారని అన్నారు ఎందుకంటే సంపదలో, శాంతిభద్రతల్లో, శాస్త్ర విజ్ఞానంలో, కుటంబ సంబంధాల్లో, సంస్కృతి సాంప్రదాయాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ కంటే అన్ని విషయాల్లో భారత్ అగ్రభాగాన ఉంది. కాబట్టి ఆ దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మన మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయి. ఆ రెండు దేశాలే కాదు... ప్రపంచ దేశాలతో పోలిస్తే కూడా మన సంస్కృతి, సాంప్రదాయాలు, శాస్త్ర విజ్ఞానం చాలా గొప్పది. ఇది గుర్తించే అమెరికా, బ్రిటన్ సహా అగ్రదేశాలన్నీ మన యువతకు అపార అవకాశాలు కల్పిస్తోందని చెప్పారు సరిగ్గా ఇప్పుడు అమెరికావంటి పాశ్చాత్య దేశాల రూపంలో, పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాల రూపంలో మన భారతీయ సనాతన ధర్మానికి, కుటుంబ వ్యవస్థకు పెను ప్రమాదం ఎదురు కాబోతోంది. ఎందుకంటే ... ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. అగ్రదేశాల అధినేతలే మన ప్రధానికి సాష్టాంగ ప్రణామాలు చేసే పరిస్థితికి వచ్చాయి. మన ఎదుగుదలను ఓర్వలేక కొన్ని పాశ్యాత్య దేశాలు మనపై లేనిపోని ఆంక్షలు విధిస్తున్నాయి. ఇగ పక్కనున్న పాకిస్తాన్ ఉగ్రవాదులు నిరంతరం మన దేశాన్ని సర్వనాశనం చేసేందుకు రకరకాల కుట్రలు చేస్తున్నారు. ఇది అర్దం చేసుకోవాలంటే ఈ దేశం కోసం, ఈ దేశ ప్రజల కోసం సర్దార్ పటేల్ చేసిన త్యాగాలను, కనబర్చిన ధైర్య, సాహసాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలిసో తెలియక కొందరు అమాయక యువత పాకిస్తాన్ వంటి ఉగ్రవాద మూకల వలలో పడి వాళ్ల జీవితాలను, వాళ్ల కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇంకొందరు కార్పొరేట్ కల్చర్ పేరుతో డ్రగ్స్, పబ్ కల్చర్ కు అలవాటు తమ భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే భారత్‌లో డ్రగ్స్, మద్యం, గంజాయి వంటి వ్యసనాల వల్ల దాదాపు 5 కోట్ల 70 లక్షల మంది తీవ్రంగా నష్టపోతున్నారు. ఉగ్రవాదం ఉచ్చులో పడి ఏటా వందల మంది బలైపోతున్నారు. మన వ్యసనాలను, మన ఆశలను ఆసరాగా చేసుకుని తొలుత మనల్ని, ఆ తరువాత మన కుటుంబాన్ని, ఆ తరువాత మన దేశాన్ని విచ్చిన్నం చేసేందుకు విదేశీ శక్తులు పొంచి ఉన్నాయి. ఎందుకంటే గత దశాబ్దంలో ఏ దేశం కూడా సాధించినంత ఆర్దిక ప్రగతి.... మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నాయకత్వంలో భారతదేశం సాధించింది. ఆర్ధిక ప్రగతిలో 4వ స్థానానికి చేరుకున్నాం. స్వావలంబన(స్వయం సమృద్ధి)లో ఊహించనంతంగా ముందుకు పోతున్నాం. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటం మానేసి...స్వదేశీ ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో ముందున్నాం అని తెలియచేసారుపాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు.మాన ఉత్పత్తులను దిగుమతి చేసుకునే పనిలేకుండా సొంతంగా



ఉత్పత్తులను తయారు చేసుకోవడమే కాకుండా ఇతర దేశాలకు సైతం వాటిని ఎగుమతి చేస్తూ ఆర్ధిక ప్రగతిలో దూసుకుపోతుండటాన్ని కొన్ని దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మనపై రకరకాల ట్యాక్స్ లు విధిస్తూ ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయి. వాటిని పట్టించుకోవాల్సిన అవసరమే లేదు. కొంత మంది నన్ను ప్రతిరోజు మీడియాలో, సోషల్ మీడియాలో హేళన చేస్తుంటారు. ఈ బండి సంజయ్ కు ఏ పనిలేదు. పొద్దున లేస్తే హిందూ ధర్మం గురించి మాట్లాడతడు. హిందు, ముస్లిం మధ్య చిచ్చు పెట్టాలని చూస్తడని అంటరు.నేను అవేమీ పట్టించుకోను. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సనాతన ధర్మమే మన బలం. ఈ దేశ మట్టిలోనే ఆ బలం ఉంది. వాటివల్లే మన దేశం సంఘటితంగా ముందుకు పోతోంది. మతం పేరు చెప్పి అవయవాలు చూసి పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులను హతమార్చితే అట్లాంటి వాళ్లను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఏరిపారేశాం. దానిని కూడా తప్పుపట్టేలా మాట్లాడటం సరికాదు. ఈ దేశానికి యువతే బలం. యువతతోనే దేశ ఐక్యత సాధ్యం. కాబట్టి యువత తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాలి. లేనిపక్షంలో కుటుంబ వారసత్వ రాజకీయాలే కొనసాగుతాయి. యువత రాజకీయాల్లోకి వచ్చి రాజకీయ సమీకరణలను మార్చడం ద్వారానే దేశాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతూ ఐక్యంగా ఉంచగలం. భారతీయ యువత, విద్యార్థులు ఐకమత్యంగా ఉంటూ మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకుంటే 2047 నాటికి 'వికసిత్ భారత్'' కావాలని కలలు కంటున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయాలు 2035 నాటికే నెరవేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి... అందుకే మన భారతీయ సనాతన ధర్మాన్ని, మన దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉంది. దురదృష్టం ఏమిటంటే. ఈనాటి యువత డ్రగ్స్, పబ్, మద్యం, కార్పొరేట్ కల్చర్ వలలో పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఓ స్కూల్ ను టార్గెట్ చేసుకుని మైనర్ అమ్మాయిలను డ్రగ్స్ కు అలవాటు చేసి వారి జీవితాలనే నాశనం చేస్తున్నారని అన్నారు. తెలిసో తెలియక యువత వారి వలలో పడుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితి మారాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి. డ్రగ్స్ పై మనమంతా యుద్ధం ప్రకటిద్దాం. డ్రగ్స్ ను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం కంకణ బద్దులై ఉంది. మీరు చేయి అందిస్తే ఆ ఉద్యమంలో మీరు భాగస్వాములైతే డ్రగ్స్ రహిత భారత దేశం (డ్రగ్స్ ముక్త్ భారత్) ఎంతో దూరంలో లేద నేటి యువతకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఆదర్శం. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. పటేల్ స్వార్థంగా ఆలోచించి ఉంటే 560 సంస్థానాలు భారత్ లో విలీనమయ్యే అవకాశమే ఉండేది కాదు. పటేల్ లేకుంటే తెలంగాణ పాకిస్తాన్ లో భాగమయ్యేది. లేదా శ్రీలంక మాదిరిగా స్వతంత్ర్య దేశమయ్యేది. మీరే చూశారు... శ్రీలంక, పాకిస్తాన్ వంటి దేశాలు ఏ విధంగా బిచ్చమెత్తుకుంటున్నాయో, ఏ విధంగా ఉగ్రవాదానికి, అరాచకాలకు బలైపోతున్నాయో. ఈరోజు మనం ఇంత ప్రశాంతంగా, ఆర్ధికంగా, సామాజికంగా అగ్రభాగాన దూసుకెళుతున్నామంటే అది సర్దార్ పటేల్ చొరవే. భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు సర్దార్ వల్లభాయిపటేల్ అని చాటి చెప్పాడు దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన ధైర్యశాలి. తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి 'ఆపరేషన్ పోలో' (పోలీస్ యాక్షన్) పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ (IAS, IPS) వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. దేశం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, విమర్శలు వచ్చినా వెనకడుగు వేయకుండా కఠిన నిర్ణయం తీసుకునే గుండె ధైర్యం పటేల్ సొంతం. దేశం ఫస్ట్. ఆ తరువాతే వ్యక్తిగతం అనేది ఆయన తత్వం. నేటి యువతకు పటేల్ స్ఫూర్తిదాయకం అని చెప్పాడు ఆయనలోని ఆలోచనలు, ఆశయాలను, క్రమశిక్షణ, దేశభక్తిని ఈనాటి యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్@150 ఐక్యతా మార్చ్'' పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు, కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో "సర్దార్@150 ఐక్యతా మార్చ్'' పేరిట జరిగే పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు సర్దార్ పటేల్ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరారు

## జీతాలు నిలిచిపోయాయి.. జీతాలు ఇప్పించండని అటెండర్ల విన్నపం

- వేతనం లేక ఇళ్లు కష్టాలబాట...
- రూ.174 జీతంతో ఎలా బ్రతుకుతాం?
- ఈజీఎస్ అటెండర్ల ఆవేదన


మల్లాపూర్ నవంబర్ 18, ప్రజాజ్యోతి: ఏడు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నామని ఈజీఎస్ అటెండర్లు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు ఎలాగందుల దేవేందర్ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా అటెండర్లు మాట్లాడుతూ 2010 నుంచి ఎన్సీసీ అవుట్‌సోర్సింగ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఈజీఎస్ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నాం.
కానీ ఇంతకాలం జీతం పెంపు మాట కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న జీతంతో కుటుంబాన్ని నెట్టుకురావడం కష్టమైందని అన్నారు.గ్రామాల్లో ఈజీఎస్ పనులు చేసే వారికి రోజుకు రూ.300 చెల్లిస్తూనే... అటెండర్లకు రోజుకు కేవలం రూ.174 మాత్రమే ఇవ్వడం అన్యాయం అని పేర్కొన్నారు.ప్రస్తుతం జీతాలు మండల, జిల్లా సమైక్యల ద్వారా జమవుతుండడంతో ఆలస్యం ఎక్కువై ఇబ్బందులు పెరుగుతున్నాయని,తమ వ్యక్తిగత ఖాతాల్లోకే నేరుగా



జీతాలు జమ చేయాలని కోరారు.ప్రభుత్వం స్పందించి జీతాలు పెంచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వారి వినతిని స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు,రాకేష్ నరేష్,రాకేష్,శేఖర్,అంజిత్, రాజయ్య,విజయ,చందు,అనూష తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు తోపారపు రజినీకాంత్

జగిత్యాల టౌన్, నవంబర్18,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు తోపారపు రజినీకాంత్ మంగళవారం రోజు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రజినీకాంత్ జిల్లా మత్స్యకారుల సంక్షేమం కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలిపారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన సందర్భంలో రజినీకాంత్ మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం, వారికి ఆధునిక వసతులు కల్పించడం మార్కెట్ సౌకర్యాలను విస్తరించడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నాం అని తెలిపారు. తదుపరి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రజినీకాంత్‌ను అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యవేళ్ల రంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక పథకాలను అమలు చేస్తోంది. కొత్తగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడిగా మీరు చేపట్టబోయే అభివృద్ధి చర్యలకు అవసరమైన సహాయం అందిస్తాం అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రజినీకాంత్ నా ఎన్నికకు సహకరించిన మంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ మత్స్యకారుల హక్కులు, జీవనోపాధి రక్షణ కోసం ఎల్లప్పుడూ పనిచేస్తాను నా బాధ్యతను మరింత పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

జగిత్యాల టౌన్, నవంబర్18, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని పూరనిపేట లో కోలువై ఉన్న శ్రీ శివ పంచాయిత లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో 2025 నవంబర్18 మంగళవారం రోజున కార్తీకమాసం పునస్కరించుకొని స్వామి వారికి అభిషేకము అనంతరము సామూహిక సత్యనారాయణ వ్రతం తులసి కళ్యాణము ను




ఘ న ంగా నిర్వహించారు ఈ కార ్యక్రమ ంలో భాగంగా ఉదయం 6 గం లకు భక్తుల స ్వహ స్త్రాల చే స్వామివారి కి ప ంచామ ృత అ భిషేక ం నిర్వహించారు తదుపరి స్వామివారి కి రకరకాల పూల తో స్వామివారి ని అలంకరించి భక్తులకు దర్శనము ఇచ్చారు దర్శనతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఉదయం10గంటలకు జంటలచే సామూహిక సత్యనారాయణ వ్రతం తులసీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం వ్రతంలో పాల్గొన్నవారిని ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపాసకులు వేద, వాస్తు పండితులు అరూట్ల పూర్ణచంద్ర చార్యులు భక్తులకు ఆశీర్వచనాన్ని ఇచ్చారు అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులతో పాటు ఆలయ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల జీవితాలు నాశనం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

కొడిమ్యాల,నవంబర్ 18,(ప్రజాజ్యోతి): మాధకద్రవ్యాలకు బానిసలైతే జీవితాలు నాశనం అవుతాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించి,ఫార్మసీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని



తెలిపారు.ల్యాబ్ ను పరిశీలించి రోగులకు అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించాలన్నారు.తదనంతరం మాధకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధకద్రవ్యాల వాడటం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని,కుటుంబాలు విచ్చిన్నం అవుతాయని వాటి ద్వారా జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్,మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్,డాక్టర్ పరమేశ్వరి,డిపిఓ(ఎన్సీడి) రవీందర్,సిహెచ్ఓ రాజశేఖర్,జిల్లా సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్,సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి రాక

ముదిగొండ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)
అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాజుపాలెం మాజీ సొసైటీ



అధ్యక్షులు బొగ్గుల గోవర్దన్ రెడ్డి కి,వారి సతీమణి, వెంకటాపురం మాజీ సర్పంచ్, రాజుపాలెం మాజీ ఎంపీటీసీ బొగ్గుల లక్ష్మీ దంపతులకు స్వదేశా గమన శుభాకాంక్షలతో హృదయ పూర్వక స్వాగతం తెలుపుతూ కుటుంబ సభ్యుల స్వాగతం పలుకుతున్నారు. మీ కుటుంబ సభ్యులు యరమల శ్రీనివాస రెడ్డి . (ఎర్రుపాలెం మండల ప్రెస్ క్లబ్ మరియు తెలంగాణ మీసేవ ఫెడరేషన్ మండల అధ్యక్షులు) శ్రీమతి నారాయణమ్మ, వంశీ కుమార్ రెడ్డి(కెనడా) కర్నాటి సుధాకర్ రెడ్డి (ఎర్రుపాలెం మండలం క్రిమిష్టు అండ్ డ్రగ్గిస్ట్, మండల అధ్యక్షులు) శ్రీమతి సుభాషిని , మహంతి( యూఎస్ఏ ),
తలపురెడ్డి సీతారెడ్డి ,
శ్రీ లక్ష్మీ సాయి పూజిత, గగన్ శ్యామ్ రెడ్డి

## తెలంగాణ సారస్వత పరిషత్తుకు ఆవుల పోతురాజుకు ఆహ్వానం

సత్తుపల్లి నవంబర్18(ప్రజా జ్యోతి)
ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి,నాన్నే నాహీరో పుస్తక రచయిత ఆవుల పోతురాజుకు హైదరాబాదు తెలంగాణ సారస్వత పరిషత్తు నుండి ఆహ్వానం అందింది. ఈ వివరాలను గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి వెంకటాచార్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈనెల(నవంబర్) 23వ తేదీన హైదరాబాదు లోని సారస్వత



పరిషత్తులో కోడూరి శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తున్నారు. సారస్వత పరిషత్తు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,డాక్టర్ జె.చెన్నయ్యల ఆధ్వర్యంలో జరిగే ఈ సాంస్కృతిక ఉత్సవంలో డాక్టర్ వాడ్రేవు చినవీరభ ద్రుడు,పద్మభూషణ్ డాక్టర్ కెవీ.వరప్ర సాదరెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు కెవీ.రమణాచారి తదితరులు అతిథులుగా పాల్గొంటున్నారు.ఈ బాలల సాంస్కృతికోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది మంది బాలలను అతిథులుగా ఆహ్వా నించారు.సత్తు పల్లి నుండి బాల అతిథిగా పాల్గొనాలని ఆవుల పోతురాజు పేరును ఆహ్వాన పత్రంలో ప్రచు రించారు.తాను రాసిన కథల పుస్తకం నాన్నే నాహీరో పుస్తక నేపథ్యాన్ని వివరిస్తూ సదస్సులో ఆవుల పోతురాజు ప్రసంగిస్తారు. నన్ను బాలల సాంస్కృతికోత్సవంలో పాల్గొనాలని కోరుతూ సారస్వత పరిషత్తు వారు పంపిన ఆహ్వానం అందింది. ఇది నాకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను.బాల అతిథిగా ఈ సదస్సులో మన సత్తుపల్లి ప్రాంతం నుండి పాల్గొంటున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వామి దీవెనలు అందరిపై ఉండాలి డాక్టర్ దయానంద్

సత్తుపల్లి నవంబర్18(ప్రజా జ్యోతి)
అయ్యప్ప మాలలు ధరించిన దీక్షపరులు 40 రోజులు దీక్ష చేసి, మంగళవారం పట్టణ శివారులోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో విరివాడ భూషణం,అజయ్ లు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు



చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై వారిని అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలలు ధరించి 40 రోజులు కఠోర దీక్ష చేసి,ఈరోజు ఇరుముడి ఏర్పాటు చేసుకున్నం దుకు అయ్యప్ప స్వామి, వారిని అభివృద్ధిలోనూ, వారు కోరుకున్న కోరికలను తీర్చాలని మనస్ఫూర్తిగా వేడుకొన్నారు. ఈ ఇరుముడి కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,జక్కం పూడి కిషోర్, యూనిస్, రామ ప్పారావు,స్వాములు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు,భక్తులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

ముదిగొండ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)
బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు పత్తి కొనుగోలు సిసిఐ ఖరీదు చేయనందున దీనిపై ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు తాత మధు మధిర ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,మాజీ



ఎమ్మెల్యే పాలేరు కందాల ఉపేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, మాజీ శాసనసభ్యులు సత్తుపల్లి వెంకట వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జెసి కృష్ణ, మాజీ ఎంపీపీ స్వామిని హరి ప్రసాద్,మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్క మల్లయ్య, మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం, గురుమూర్తి, నాగార్జున, శంకర్, కోటేష్ యాదవ్, వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే లాల్ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ రామారావు

ముదిగొండ నవంబర్ 18 (ప్రజాజ్యోతి)
ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు జరుగుతున్న ఆరోగ్య మహిళ పథకంనందు ఉన్న మహిళలకు కార్యక్రమం గురించి వివరించి అందులో భాగంగా మహిలాలకు వివిధ రకాల క్యాన్సిర్ స్క్రీనింగ్ పరీక్ష్యలు అనారోగ్యాంగా ఉన్న వారిని 102 ద్వారా జిల్లా హాస్పిటల్ కి రెఫెర్ చేశారు.
సాన్స్ ఛాన్స్ ప్రోగ్రాం అంటే 5సం. లోపు పిల్లల్లో నిమోనియా కేసులను తగ్గించడం.మరణా లను నీవరించడం మరియు సమయనకి చికిత్స అందిచడం ఈ ప్రోగ్రాం ఫిబ్రవరి28 నుంచి 28.2.2026 వరకూ చేయాల్సిఉంటుంది. అన్నారు.యాంటీ మైక్రోబియల్ ఔశాదాల (యాంటీ బయోటిక్స్ యాంటీవైరాల్స్ మరియు యాంటీ పంగల్స్ వంటివి ) వాడడం వలన ఇన్ఫెక్షన్స్ చికిత్స చేయడం మరింత కష్టతరం అవుతుంది. యాంటిబయోటిక్ వల్ల దీర్ఘ కాలీక అనారోగ్యలు, అధిక ఆరోగ్య సంరక్షణ ఖర్చులు మరియు మరణ ప్రమాదం పెరుగుతుంది అని తెలిపారు.టోభాకో ఫ్రీ యూత్ క్యాంపున్. పొగాకు మరియు సంబంధిత పదార్థాల ప్రమాదం పై యువతకు అవగహన కల్పించాలి అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాలు ప్రతి సంవత్సరము నవంబర్ 15 నుండి 21 వరుకు జరుగుతాయి. ఇందులో తల్లీ మరియు శిశువు సంరక్షణ పై ఎక్కువ ద్రుష్టి



పెట్టాలని అన్నారు. ముదిగొండ గ్రామం లో ఉన్న ప్రవేట్ ల్యాబ్ లను సందర్శించి ప్రతి ల్యాబ్ లకు రిజిస్ట్రేషన్ తప్పనసారీ అని తెలిపారు.
ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిని సన్మానం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో వైద్యాధికారి అరుణాదేవి ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు సి యచ్ ఓ మధుసూదా ఐరావు సూపర్ వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్స్ కుమారి, శారదా, ఫార్మసిస్ట్ సత్యవతి,పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయండి సిడిపిఓ మెహర్ ఉన్నిసా

సత్తుపల్లి నవంబర్18(ప్రజా జ్యోతి)
డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిడిపిఓ మెహర్ ఉన్నిస అన్నారు.



మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో నషాముక్తి భారత్ అభియాన్ 5 సంవత్సరాల మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సును ఆమె ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ కళాశాల జాతీయ సేవ పథకం సంయుక్త ఆధ్వర్యంలో యువతకు అత్యంత ప్రమాదకరమైన మాదకద్ర వ్యాల దుర్యోనీగంపై సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల జాతీయ సేవ పథకం ఆఫీసర్ బలిసిపాటి సీతారాములు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు చాలా ప్రమాదక రమని,విద్యార్థి చిన్న వయసులోనే తమ శక్తిని కోల్పోవడంతో పాటు, జ్ఞాపక శక్తి తగ్గుతుందని, ఆలోచనలు బలహీనమవుతావని ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపి గుండె,కాలేయం, ఊపిరితి త్తులు,కిడ్నీ మానసిక సమస్యలు ఎక్కువ అయి డిప్రెషన్ కు దారితీస్తాయని అన్నారు.
చదువుపై శ్రద్ధ ఉండదని, భవిష్యత్తు నాశనం అవుతుందని,అనుచితంగా ప్రవర్తిస్తారని, వీటినుంచి బయట పడాలంటే వీటిపై కచ్చితంగా అవగాహన కలిగి, పది మందికి చెప్పే విధంగా ఉండాలని సూచించారు.
ప్రతి విద్యార్థి బాధ్యతగా ఉంటే డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు.
ప్రతి ఒక్కరూ సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలని, మాదకద్రవ్యాల పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరు శేషారత్నకుమారి, కళాశాల సైన్స్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్ మీరా సాహెబ్, అన్ని బ్రాంచీల విభాగాల అధిపతులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్,ఫ్యాకల్టీ మెంబర్స్,ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ సూపర్వైజర్లు గంగాజలం, సుజాత, రజిని,రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరం

### డిఎం అండ్ హెచ్ ఓ డా డి రామారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదేశా నుసారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు ఆధ్వర్యంలో కార్యాలయం లోని సిబ్బందితో కలిసి మత్తు పదార్థాల దుర్విని యోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నశా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గారు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం సమాజాన్ని లోపల నుంచి దెబ్బతీసే ప్రమాదకరపు వ్యసనమని పేర్కొన్నారు.ముఖ్యంగా 15 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఎక్కువగా ఈ వ్యసనానికి గురవుతుండటం అత్యంత ఆందోళనకరమని అన్నారు. మత్తు పదార్థాల ప్రభావం వల్ల చదువులో వెనుకబాటు, కుటుంబ కలహాలు,ఆరోగ్య సమస్యలు, వ్యక్తిత్వ మార్పులు, ఉద్యోగావకాశాలు కోల్పోవడం వంటి నష్టాలు ఏర్పడి యువజీవితాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు.సమాజంలో కూడా అనేక దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వివరించారు. నేరాల పెరుగుదల, హింసాత్మక ప్రవర్తన, ఆర్థిక నష్టం, కుటుంబ సంబంధాల దూరం కావడం, గ్రామ స్థాయి లోపల శాంతి–భద్రతలు భంగం చెందడం వంటి సమస్యలు మత్తు పదార్థాల దుర్వినియోగం వల్లే ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్థాల వ్యసనం నుండి



బయటపడటం ఎందుకు కష్టమో కూడా వివరించారు. శరీరం అలవాటు పడటం, విడిచే సమయంలో వచ్చే తీవ్రమైన శారీరక–మానసిక లక్షణాలు,ఒత్తిడి,నిరాశ,ఒంటరితనం,అలాగే చెడు స్నేహితుల ప్రభావం వంటి కారణాలు వ్యక్తిని తిరిగి అదే వ్యసనంలోకి నెడుతున్నాయని చెప్పారు. డ్రగ్ దుర్వినియోగాన్ని నివారించడా నికి కుటుంబ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది,సమాజం మొత్తం కలిసి పనిచేయాలి. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు, మార్గదర్శక సమావేశాలు, యువతకు సరైన దిశానిర్దేశం ఇవ్వడం అత్యంత అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబ డింది.ఈ కార్యక్రమములో సుబ్రహ్మణ్యం డి.ఇ.ఎం.ఓ. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్.మోతీయ, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తులో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

### డ్రగ్స్ మహమ్మారిని మొగ్గ దశలోనే తుంచి వేద్దాం.... బి. నాగరాజు మున్సిపల్ కమిషనర్ అశ్వారావుపేట

### మున్సిపల్ కార్యాలయంలో నషా ముక్త్ భారత్ అభియాన్

అశ్వారావుపేట, నవంబర్ 18,ప్రజాజ్యోతి :
మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోవద్దని, డ్రగ్స్ మహమ్మారిని



మొగ్గ దశలోనే తుంచి వేద్దామని అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు అన్నారు. అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి మెప్మా, మున్సిపల్ సిబ్బందిచే మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి మంచి అలవాట్లు నేర్చుకోవాలని మత్తు పదార్థాలకు బానిసలు అయితే బతుకులను నాశనం చేసుకున్నట్లేనన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలని, మత్తు పదార్థాల నియంత్రణకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని వివరించారు. మత్తు పదార్థాల వలన కుటుంబానికి, సమాజానికి తీవ్ర నష్టం కలిగించిన వారి మవుతామని, మత్తు పదార్థాల వినియోగం వల్ల ఉత్సాహంతో ఊరక లెత్తాల్సిన యువకులు యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగా నిర్వీర్యమైపోతున్నారన్నారు. మత్తు పదార్థాల విక్రయాలపై అనుమానం వస్తే 14446( ఎన్ఎమ్ బిఏ) టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆలయాలను ప్రభుత్వంలో విలీనం చేయాలి

### -అలవాల రాజా మాదిగ

భద్రాచలం టౌన్, నవంబర్ 18,ప్రజాజ్యోతి)
కార్తీక మాసం సందర్భంగా దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామం లోని చిన్న అరుణాచలం గుడికి వచ్చిన మహిళా భక్తులకు అగ్ని ప్రమాదం జరిగి గాయాలు కావడం బాధాకరం అని, ఈ మధ్యకాలంలో చాలామంది భక్తుల నుంచి భారీగా విరాళాలు సేకరించి ప్రైవేటు ఆలయాలను నడుపుతూ నిబంధనలు పాటించడం లేదని సామాజిక ఉద్యమ నేత అలవాల రాజా మాదిగ అన్నారు. దేవుడిపై ఉన్న భక్తితో ఆలయాలకు భక్తుల వెళుతుంటే ప్రైవేటు ఆలయాల వారు భక్తుల నుండి దోపిడీ చేస్తున్నారని,ప్రైవేట్ ఆలయాలకు భక్తులు అధికంగా రావాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూ రాబట్టుకుంటున్నా రని అన్నారు. ప్రైవేటు ఆలయాల వారు కోట్లను గడిస్తున్నారని,దేవాదాయ శాఖ ప్రైవేటు ఆలయాలన్ని టిని దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకోవా లని, తద్వారా ప్రభుత్వం అన్ని నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తుందని అన్నారు.



దుమ్ముగూడెం మండలం లోని నర్సాపురం గుడిలో జరిగిన ప్రమాదం బాధాకరం అని, మరే భక్తునికి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్

ముదిగొండ నవంబర్ 18(ప్రజా జ్యోతి)
నేలకొండపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ పరంజ్యోతి అధ్యక్షతన మాదకద్రవ్యాల నిరోధ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల ప్రభావం అధికమైందని దానిని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వ రాష్ట్రాలు చర్యలు చేపడు తున్నాయని అందులో భాగంగానే



ఈరోజు నిషాముక్త భారత్ అభియాన్ చేపడుతున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఆరోగ్యం పాడై ఆర్థికంగా విద్యాపరంగా నష్టపోయి సమాజంలో హీనస్థితికి చేరుకుంటారని అది సమాజానికి క్యాన్సర్ వంటిదని తెలిపారు. యువత డ్రగ్స్ పారిన పడకుండా అవగాహనతో మెలగాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 18001252523 కు తెలియచేయాలనీ, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

## రామనామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం

### వీరాంజనేయ స్వామి ఆలయంలో అన్నసమారాధన

అశ్వారావుపేట, నవంబర్ 18, ప్రజాజ్యోతి :
మున్సిపాలిటీ పరిధిలోని నందమూరి కాలనీ లో కొలువుతీరి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద కార్తీక మాసం చివరి మంగళవారం పురస్కరించుకొని సహస్రనామార్చనలు , ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు కమిటీ బాధ్యులు బోగవల్లి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో వచ్చేటటువంటి చివరి మంగళవారం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఈ మంగళవారం స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామన్నారు. అయ్యప్ప, ఆంజనేయ, భవాని మాలాదారులకు ప్రత్యేకంగా ప్రత్యేకంగా



ప్రత్యేకంగా బిక్ష ఏర్పాటు చేశామన్నారు.స్వామి వారి భక్తుల సహకారంతో వారి ఆధ్వర్యంలో అఖండ అన్న సమారాధన కార్యక్ర మానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారన్నారు. జైశ్రీరామ్ నినాదాలతో స్వామివారి ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ బాధ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## కొడుకు వేధింపులతో వృద్ధ తల్లి ఆవేదన.

### నా కొడుకు నన్ను చంపుతానని బెదిరిస్తున్నాడు... ప్రభుత్వమే నన్ను రక్షించాలి....

పాల్వంచ(టౌన్),నవంబర్ 18(ప్రజా జ్యోతి):
పాల్వంచ ప్రెస్క్లబ్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బసవతార కాలనీలో నివసిస్తున్న 74 ఏళ్ల వృద్ధ మహిళ ఎండి ముంతాజ్ బేగం కన్నీళ్లు పెట్టుకుని తన ఆవేదన వ్యక్తం చేశారు.తన చిన్న కుమారుడు ఎం.డి.రహమత్ ఖాన్,అతని భార్య గులాబ్ షా,ఆమె బంధువులు,రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇమ్రాన్,అతని బౌన్సర్ల నుంచి ప్రాణహాని ఉందని వృద్ధురాలు ఆరోపించారు.
ముంతాజ్ బేగం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి:
తాను ఒంటరిగా భర్త నిర్మించిన ఇంటిలో (సంఖ్య 4-124/3)






నివసిస్తున్నానని,వయస్సు మీద పడటంతో పాటు బీపీ,షుగర్, థైరాయిడ్,గుండె సమస్యలతో బాధ ప డుతున్నాన ని తెలిపారు.తనకు నలుగురు కుమారులు,ఒక కుమార్తె ఉండగా,అందరూ వేరువేరు చోట్ల జీవిస్తున్నారని చెప్పారు. భర్త ఫయాజుద్దీన్ మరణానికి ముందు ఇంటిపై వీలునామా రాయించి,తాను బ్రతికే వరకూ ఇల్లు తన పేరుపై ఉండేలా,తరువాత పిల్లలందరికీ సమానంగా పంచాలని రిజిస్టర్ చేశారని ముంతాజ్ బేగం తెలిపారు. అయితే గత రెండేళ్లుగా తన చిన్న కుమారుడు రహమత్ ఖాన్ బయట వేరుగా ఉంటూ తరచూ ఇంటికి వచ్చి, తన భార్య బంధువులు,రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇమ్రాన్,అతని బౌన్సర్లతో కలిసి దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు.ఇంటిని తన పేరుపై రాసివ్వాలని ఒత్తిడి చేస్తూ,ప్రాణ హాని కలిగేలా బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు.గత నెల 12న అదే గుంపు ఇంట్లోకి వచ్చి దుర్భాషలు మాట్లాడి, చంపుతామని బెదిరించడంతో పాటు ఇంట్లో ఉన్న సీసీటీవీ మెమరీ కార్డు కూడా తీసుకెళ్లారని వృద్ధురాలు తెలిపారు.ఈ విషయం రూరల్ ఎస్పీకి తన పెద్ద కుమారుడు ఫిర్యాదు చేయగా,పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఆధారాలు సేకరించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె వాపోయారు.తన చిన్న కుమారుడు,అతని భార్య తరపున బంధువుల నుంచి నిజంగానే ప్రాణహాని ఉందని చెబుతూ, ప్రభుత్వం,జిల్లా కలెక్టర్,ఎస్పీ జోక్యం చేసుకుని తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ముంతాజ్ బేగం విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బాధితురాలి కుటుంబ సభ్యులు ఎండి షఫీ ఖాన్,సాబీర్ ఖాన్,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త నగరాన్ని నిర్మిస్తాం

మొదటిపేజీ తరువాయి..

భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ



సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మరోమారు ఐటీ దాడులు

**పాస్తాహౌజ్, షాగ్ హౌజ్, మెహిఫిల్‌లో అక్రమాలు!!**
**ప్రముఖ హోటల్ యజమానుల ఇళ్లల్లో సోదాలు**

హైదరాబాద్,నవంబరు18(ప్రజాజ్యోతి): నగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపింది. ప్రముఖ హోటళ్ల చైర్మన్‌లు, డైరెక్టర్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. హైద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న హోటల్స్ బిజినెస్‌పై ఐటీ సోదాలు నిర్వహించారు. మొత్తం 30 చోట్ల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగ్ హౌస్, మేహిఫెల్ హోటల్లో యజమానుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగౌస్ , మేహిఫెల్ హోటల్స్ ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్నాయి. ఈ హోటల్స్ ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రాజేంద్రనగర్‌లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్, మహమ్మద్ ముస్తాన్ ఇళ్లల్లో ఐటీ అధికారులు సోదాలు చేసారు. ఈ క్రమంలో రికార్డుల్లో చూపిన ఆదాయం, నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హవాలా, నకిలీ లావాదేవులు, అనుమానాస్పద ట్రాన్సాక్షన్ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్యాక్స్ చెల్లింపులో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. పిస్తా హౌస్ ఓనర్ మజీద్ నివాసంలో ఆరు బృందాలు సోదాలు జరుపుతున్నాయి. పిస్తా హౌస్‌లో పనిచేసే వర్కర్ల ఇళ్లల్లోనూ, వర్కర్లకు కల్పించిన వసతి నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. వారికి సంబంధించిన ఫోన్లు, కంప్యూటర్లను ఐటీ అధికారులు చెక్ చేశారు. ఫోన్లలో, కంప్యూటర్లో ఉన్న డేటాను ఐటీ శాఖకు సంబంధించిన హ్యాకర్లు విశ్లేషిస్తున్నారు. అయితే పిస్తా హౌస్ అకౌంటెంట్ మాత్రం అందుబాటులోకి రాని పరిస్థితి. బినామీల పేర్లతో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణల నేపథ్యంలో వర్కర్ల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నాయి. సోదాల్లో కీలకమైన డాక్యుమెంట్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కంప్యూటర్ కి సంబంధించిన హార్డ్ డిస్కులు, కీలక పత్రాన్ని సీజ్ చేశారు. అంతే కాకుండా వర్కర్ల నుంచి ఐటీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. కాగా.. సుమారు 600 మంది పైగా ఐటీ అధికారులు 30 బృందాలుగా ఏర్పడి నగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు జరిపారు.





## రైతులను అన్నివిధాల మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమాను రాష్ట్రంలో ప్రవేశ పెట్టకుండా రైతులను అరిగోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద రైతు దీక్షకు ఏలేటి సంఘీభావం**

**దీక్ష విరమింప జేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 18 ,( ప్రజాజ్యోతి ) బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 24 గంటల పాటు చేపట్టిన రైతు నిరాహార దీక్ష కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నకలకు ముందు వరంగల్ డిక్లరేషన్ లో చేసిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు . రైతులు కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండా పోవడం బాధాకరం అన్నారు. పంట నష్ట పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాగో నష్ట పరిహారం ఇవ్వడంలేదని, కనీసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన అమలుపరిస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫసల్ బీమా యోజనను రాష్ట్రం లో అమలు పరచకుండా రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. పంట కొనుగోలులో కూడా తప్ప తరుగు పేరిట సంచికి 2 నుంచి 3 కిలోలు దాదాపు క్వింటాల్ కు 7 కిలోల మేర అంటే ఈ రాష్ట్రంలో కొనుగోలు చేసే ధాన్యంలో 7% పైగా తూకంలో కట్ చేసి సంవత్సరానికి 2800 కోట్ల భారీ కుంభకోణం సివిల్ సప్లై శాఖలో చేస్తున్నారని దుయ్యబట్టారు. మరి ఈ డబ్బు ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయి సమాధానం చెప్పాలన్నారు. రైతు సంఘాల లెక్కల ప్రకారం దాదాపు 10 లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని చెప్తున్నారు. 5 లక్షల ఎకరాలకైనా పంట నష్ట పరిహారం ఇస్తారనుకుంటే, కేవలం 1 లక్ష ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మంత్రి చేస్తున్నారు. అది కూడా కేవలం ఎకరానికి 10 వేలు ఇస్తామంటూ మభ్యపెడుతున్నారు. ఎకరానికి పెట్టుబడి 30 నుండి 40 వేలు ఐతే కనీసం పెట్టుబడి సాయం చేయకుండా ఎగ్గొట్టి, ఇప్పుడు నష్ట పరిహారం సైతం 10వేలు ఇస్తామంటూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సీజన్ రైతు బందు ఎగొట్టారు, రెండు సీజన్ ల బోనస్ ఎగ్గొట్టారు. వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్లకు ఇస్తామంటూ ముఖ్యమంత్రి మాట మారుస్తున్నారని అన్నారు. బూటకపు మాటలు చెప్తూ ప్రజలను, రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రిజర్వేషన్ లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు . ఒక పక్క అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ విద్యార్థులను, ఉద్యోగులను, నిరుద్యోగులను మహిళలను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. విద్యార్థులకు దాదాపు 10వేల కోట్ల ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా మోసం చేస్తున్నారని అన్నారు. మహిళలకు 2500 లు, విద్యార్థులకు స్కూటీ లు, నిరుద్యోగులకు భృతి, ఇలా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని అన్నారు. ఉద్యమాల గడ్డ నల్గొండ మీద మొదలైన ఈ ఉద్యమం ప్రతీ జిల్లాకు విస్తరింప జేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , చెల్లా శ్రీలత రెడ్డి , జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## సర్, ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు జరిగినా దానిని వెంటనే పార్టీ నేతలు సవాలు చేయాలని కాంగ్రెస్ కోరింది. మంగళవారంనాడిక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పార్టీ నేతలు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఐఆర్ పూర్తి భిన్నమైన స్వభావం కలిగి ఉందని, గతంలో ఈ పక్రియ చేపట్టినప్పుడు తీసుకున్న సమయంతో పోల్చుకుంటే చాలా తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలనే ఆరాటమే కనిపిస్తోందని మెజారిటీ నేతలు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తగినంత మంది బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్టు రాష్ట్రాల నేతలు పార్టీ అధిష్ఠానానికి వివరించారు. దీనిపై కేంద్ర నాయకులు స్పందిస్తూ, ముసాయిదా జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా తొలగించినా, బోగస్ ఓటర్లను చేర్చినా వెంటనే అభ్యంతరాలు లేవనెత్తాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశర చేసింది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలను నమోదు చేయకపోవడం వల్లే ఓటర్ల జాబితా సరిగానే ఉందని, పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించుకున్నట్టు పేర్కొంది. బిహార్ తరహాలో కాకుండా ఈసారి ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు కనిపించినా లీగల్ టీమ్‌ల సాయంతో అభ్యంతరాలు తెలియజేయాలని,్గ ÷నైల్ లిస్ట్ తర్వాత కూడా అప్పీల్స్ చేయాలని పార్టీ కేంద్ర నాయకులు సూచనలు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌పై మానిటర్ చేసే మెకానిజం ఉన్నా చిన్న పార్టీలకు ఆ అవకాశం లేకపోవడాన్ని ప్రశ్నించారు. ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, దాన్ని పార్టీల మీద నెట్టేయకూడదని అన్నారు. బీజేపీ షాడోలో ఈసీ పనిచేయరాదని, ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ పక్రియను ఆయుధంగా చేసుకోరాదని ఖర్గే అన్నారు. ఈ విషయంలో పార్టీ కార్యకర్తలు, బీఎల్ఏలు, జిల్లా, సిటీ, బ్లాక్ అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని, నిజమైన ఓటర్లను తొలగించడం, బోగస్ ఓట్లను చేర్చేందుకు చేసే ఎలాంటి ప్రయత్నం జరిగినా వెంటనే బయటపెట్టాలని సూచించారు.

## ఐబొమ్మ కేసులో ఇడి ఆరా

**హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ**

హైదరాబాద్,నవంబర్18(ప్రజాజ్యోతి): 'ఐ బొమ్మ' కేసులోకి ఈడీ రంగంలోకి దిగింది. దీనికి సంబంధించి హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ రాసింది. ఐ బొమ్మ కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ కేసుకి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ రాసిన లేఖలో పేర్కొంది. ఇప్పటికే ఐ బొమ్మ యజమాని ఇమ్మడి రవి, అలియాస్ ఐబొమ్మ రవి బ్యాంక్ ఖాతా నుంచి రూ.3.5 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు.. విదేశీ బ్యాంక్ అకౌంట్ల నుంచి పెద్దమొత్తంలో రవి ఖాతాకు నిధులు బదిలీ అయినట్టు భావిస్తున్నారు. నెలకు రూ.15లక్షలు క్రిప్టో వాలెట్ నుంచి రవి ఖాతాకు బదిలీ అయినట్టు తెలుస్తోంది. వీటిపై ఈడీ దర్యాప్తు చేయనుంది. మరోవైపు.. ఈ కేసుకి సంబంధించిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐ బొమ్మ రవి నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఐ బొమ్మ, బప్పం టీవీ పేరు మీద 17 వెబ్సైట్లు నిర్వహించినట్లు గుర్తింపు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

మొదటిపేజీ తరువాయి..


రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లా విభాగంలో కేటగిరీ–1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటిని తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ–2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి.కేటగిరీ–3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం



నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు–భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు. దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967